**ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి**


➤ మిగతా 2వ పేజిలో..

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**దివిస్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**
➤ మిగతా 2వ పేజిలో..

సూర్యాపేట | గురువారం | 22-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 179 | పేజీలు: 4 | వెల: రూ.1/-

# శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

- పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదు
- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే చివరి రోజు కావాలి
- విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా!
- డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించండి
- గంజాయి, డ్రగ్స్ తరిమేయండి
- ఏపి పోలీసు శాఖ ప్రతిష్ట మళ్లీ నిలబెడదాం
- ప్రజల భద్రతకు భరోసా ఇద్దాం
- హోం శాఖలో రివ్యూలో నారా చంద్రబాబు నాయుడు

( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పుదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తిస్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలుసచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరికరాల ఏఎంసీకి దిక్కులేదు....కాలం చెల్లిన వాహనాలుపోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు

## పారదర్శకంగా..
# వేగంగా భూసేకరణ

- ఏరోజుకారోజు...వివరాలు అందించాలి
- దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి
- ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా
- ట్రిపుల్ ఆర్‌పై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



హైదరాబాద్,ఆగస్ట్21 ( నిజం చెపుతాం న్యూస్ )

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ పక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు.

ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులనుఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

## రూ.2 లక్షల రుణమాఫీ
# హామీ బూటకం

- రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ
- ప్రభుత్వం అర్ధసత్యాలు, అసత్యాలను చెబుతోంది
- మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది
- ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్,ఆగస్ట్21** ( నిజం చెపుతాం న్యూస్ )

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమనిబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్ధసత్యాలు, అసత్యాలన్నారు.




రుణమాఫీ పేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ.. గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉప సంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు.

# రియాక్టర్ పేలుడు ఘటనలో 7గురు మృతి

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- చర్యలకు కలెక్టర్‌కు ఆదేశాలు

**అమరావతి,ఆగస్ట్21** (( నిజం చెపుతాం న్యూస్ )

అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తజిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం ఇచ్చారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనలో 7 గురు ప్రాణాలు కోల్పోవడం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది అనే సమాచారం పై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన, బాధితులకు అందుతున్న సాయంపై ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో 7 గురు చనిపోగా... 30 మందికిపైగా తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చికిత్స పొందుతున్న వారి ప్రాణాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉన్నతాధికారులను, పరిశ్రమల శాఖ అధికారులను అక్కడే ఉండి పూర్తి స్థాయి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం అదేశించారు.

# కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళన

- ఆస్పత్రిలో విధ్వంసంపై నిర్లక్ష్యం
- ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం

**కోల్‌కతా,ఆగస్ట్21**( నిజం చెపుతాం న్యూస్ )

కోల్‌కతా కేసులో డాక్టర్ల ఆందోళ కొనసాగుతోంది. ఆర్జీకర్ ఆస్పత్రి పై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఘటనలో ఇద్దరు ఏసీపీలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణలతో వేటు పడింది. ఆస్పత్రిపై విధ్వంసం సృష్టించిన 40 మంది దుండగులు అరెస్టు అయ్యారు. కోల్‌కతా మెడికో హత్యాచార ఘటనకు సంబంధించి డాక్టర్ల ఆందోళన కొనసాగుతోంది. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన కొంతమందిపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంచాలనం సృష్టించింది. ఈ కేసులో ఇప్పటికే కొంతమందిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే తాజాగా ఆర్జీకర్ ఆస్పత్రిపై అర్ధరాత్రి విధ్వంసం సృష్టించిన ఆందోళన కారులు 40 మందిని పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లలో పాల్గొన్న మరికొంది కోసం సీసీటీవీ ఫూటేజీని పరిశీలిస్తున్నారు. ఈ విధ్వంస ఘటనను పోలీసులు నిలువరించలేకపోవడంతో ఇద్దరు ఏసీపీలు, ఎస్ఐలు సస్పెండ్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం సుప్రీం కోర్టులో వాదనలు జరిగాయి. ఆస్పత్రుల్లో వైద్యుల భద్రత కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసేందుకు సుప్రీంకోర్టు తొమ్మిది మంది సభ్యులతో కూడిన జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో తీవ్ర సంచలనం సృష్టించిన జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం కేసును సుమోటోగా స్వీకరిస్తూ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. టాస్క్‌ఫోర్స్‌లో హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రుల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి చోటు కల్పించింది. పని ప్రదేశాల్లో వైద్యులపై లైంగిక పరమైన హింసను నివారించేందుకు.. వైద్యులు, నర్సులకు భద్రత, గౌరవప్రదమైన పరిస్థితులు కల్పించడానికి జాతీయ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఎన్‌టీఎఫ్‌కు నిర్దేశిరచింది. ఈ మేరకు టాస్క్‌ఫోర్స్, తన మధ్యంతర నివేదికను మూడు వారాల్లోగా.. పూర్తిస్థాయి నివేదికను రెండు నెలల్లోగా సమర్పించాలని ఆదేశించింది. టాస్క్‌ఫోర్స్‌కు కేంద్ర క్యాబినెట్, హోంశాఖ, ఆరోగ్యశాఖ కార్యదర్శులు.. జాతీయ వైద్యమండలి (ఎన్ఎంసీ) చైర్‌పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రెసిడెంట్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారని ధర్మాసనం పేర్కొంది. వైద్యులపై భౌతికదాడులు, లైంగిక హింసకు సంబంధించి వైద్యసంస్థలు తమకు తాము ఎలాంటి నిబంధనలను రూపొందించుకోకపోవడం తీవ్ర ఆందోళనకరం అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని త్రిసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. వైద్యుల భద్రత కోసం చట్టాలు ఉన్నాయని.. అయితే అవి వ్యవస్థాగత సమస్య (సిస్టమెటిక్ ఇష్యూస్)లను పరిష్కరించలేవు అని వ్యాఖ్యానించింది. పనిచేసే చోట వైద్యులకు భద్రతాలేమిపై సుప్రీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. క్షేత్రస్థాయిలో మార్పులు తెచ్చేందదుకు మరో అత్యాచారమో.. హత్యో జరిగేదాకా ఎదురుచూడకూడదు అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆర్జీకర్ ఆస్పత్రిలో హత్యాచారం, హత్యకు గురైన జూనియర్ వైద్యురాలి పేర్లు, ఫొటోలు, వీడియోలను తక్షణమే సామాజిక మాధ్యమాల్లోంచి తొలగించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హత్యాచార ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహిస్తున్న వైద్యులు.. ఆందోళనలను విరమించి, ఎప్పటిలాగే వైద్యసేవలు కొనసాగించాలని అప్పీలు చేసింది.

## మునుగోడులో మాలల భారత్ బంద్...



ఎస్సీ వర్గీకరణ తీర్పును వెనక్కి తీసుకోవాలి

మునుగోడు ఆగస్టు 21 (నిజం చెబుతాం): ఎస్సీ ఎస్టీలకు వ్యతిరేకంగా,రాజ్యాంగానికి వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యములో ఇచ్చిన భారత్ బంద్ పిలుపులో భాగంగా మునుగోడులో అంబేద్కర్ యువజన సంఘం మునుగోడు మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యములో మునుగోడులో బంద్ పాటించడం జరిగింది..ఈ సందర్భంగా వ్యాపార వాణిజ్య సముదాయాలను , ప్రభుత్వ ప్రయివేటు విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలను బంద్ చేయించారు..ఈ సందర్భంగా మండల కేంద్రములో ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు.తహశీల్దార్ నరేందర్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ తీర్పును వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల ముందు ముందు పెద్ద యెత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు..నాయకులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్,ముచ్చపోతుల నర్సింహ,ముచ్చపోతుల శ్రీనివాస్, రెడ్డిమళ్ళ యాదగిరి,చలిచీమల యాదగిరి,బెల్లం బాల శివ రాజు, ముచ్చపోతుల శ్రీకాంత్,బేరి రవీందర్,నిరుడు రాజారాములు,దశరథ,పెరుమాల్ల శ్రీరామ్,లక్ష్మయ్య,చింతపల్లి సాగర్,బొల్లు శ్రీను,వంశీ,పవన్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన, బంద్



రాజాపేట,ఆగస్టు 21 (నిజంచెపుతాం)జాతీయ మాల మహానాడు ఎస్సీ విభజనకు వ్యతిరేకంగా భారత్ బంద్ పిలుపుమేరకు బుధవారం రాజపేట గ్రామంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేసి బంధు కార్యక్రమం చేపట్టారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో బంధు కు పిలుపునిచారు. స్థానికంగా ఉన్న దుకాణ సముదాయాలను బందు చేయించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం పాదాల వద్ద వినతి పత్రాన్ని సమర్పిస్తూ నిరసనను తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుర్రం నరసింహులు,మండల అధ్యక్షులు మన్నే యాదగిరి,ఉపాధ్యక్షులు గొర్రె మల్లేశం,మండల నాయకులు గుర్రం పాండు,ఎర్ర గోకుల జస్వంత్,మన్నె రాములుతుంగ బాలరాజు,వంపు బాబురావు,ఒంపు కనకరాజు,ఎర్ర గోకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## 150 మంది రైతులకు ఉచితంగా లింగాకర్షక బుట్టల పంపిణి



మునుగోడు ఆగస్టు 21 (నిజం చెబుతాం): మునుగోడు మండల పలీవేల గ్రామంలో జాగృతి ప్రాజెక్టు లో భాగంగా యల్డిసి (%ాణజ%),దేశపాండే మరియు బాయిర్ క్రాప్ సైన్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్తి లో వచ్చు గులాబి రంగు పురుగు యొక్క యాజమాన్యం గురించి రైతులకు వివరించడం జరిగింది అదేవిధంగా రైతుల యొక్క ప్రత్తి పంటలను గమనించడం జరిగింది.సహాయ వ్యవసాయ అధికారి యెల్లయ్య.మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఎల్డిసి కంపెనీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్,బేయర్ క్రాఫ్ సైన్స్ మేనేజర్ డి.లక్ష్మి నారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి అకిల్,దేశపాండే ప్రతినిధి(%జూ.బ ఝఋఝస్త్రవతీ% ) పి. మునేశ్, పావని, స్వామి,మరియు రైతులు రమేష్,మలేశ్, %శ్రీఱఅస్త్రుంఝఎఎ% ప్రవీణ్ కుమార్ ఈద సుమారు 150 రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా 150 మంది రైతులకు ఉచితంగా 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది...

## ్గటాల్క్ టైం టీ స్టాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్,ఆగస్టు21 (నిజంచెపుతాం):



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ కాంప్లెక్స్ వద్ద టాల్క్ టైం టీ స్టాల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని వారి చేతుల మీదుగా టీ స్టాల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలచారి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,కామిశెట్టి భాస్కర్, మాధగొని శేఖర్,వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్

చౌటుప్పల్,ఆగస్టు21 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ 65 వ జాతీయ రహదారిపై ఉన్న దివిస్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు.బుధవారం రోజున చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన బాధిత రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కె. హనుమంతు జెండగే కు వినతిపత్రం సమర్పించి దివిస్ కంపెనీ వల్ల రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు.వ్యర్థ రసాయనాలతో వస్తున్న బోర్ నీళ్లను వాటర్ బాటిల్స్ తో కలెక్టర్ కు చూపించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు రావాలని కలెక్టర్ ను కోరగా కలెక్టర్ స్పందించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ప్రతి ఏటా లక్షల రూపాయలు విలువ చేసే పంటల ను, పశుసంపదను రైతులు నష్టపోతున్నారని అన్నారు.దివిస్ కంపెనీ ఆవరణలోనే బోర్ వెల్స్ ద్వారా సుమారు150 బోర్లను వందలాది ఫీట్ల లోతు వేయించి వాటిల్లో కంపెనీ నుండి వెలువడే వ్యర్థ రసాయనాలను పంపడంతో కంపెనీ చుట్టూతా ఉన్న భూముల్లోని భూగర్భ జలాలు మొత్తం కలుషితమై పంట నష్టం,ప్రాణ నష్టానికి కారణం అవుతున్నారని అన్నారు.వేసిన పంటలు వ్యర్థ రసాయనాల వల్ల మాడి మసైపోతున్నాయని అన్నారు.పశువులు ఈ నీళ్లను తాగడం వల్ల చనిపోతున్నాయని అన్నారు.పశువులకు నీళ్లు తాపడానికి రైతులు ట్యాంకర్ల ద్వారా కొనుగోలు చేసి తాపుతున్నారన్నారు. ఈ కంపెనీ వెదజల్లే విషవాయువులను, వ్యర్థ రసాయనాలను ఆపడానికి సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు,పశు పోషణ కరువై రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. బాధిత రైతులకు ఒక ఎకరానికి 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన సిపిఎం ఉధృతమైన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,బాధిత రైతులు సామ జనార్దన్ రెడ్డి, గుండెబోయిన బాలకృష్ణ, అనంతుల రాములు, శ్రీరాముల బక్కయ్య, జిల్లల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



వలిగొండ ఆగస్టు 21 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామక్రిష్ణా రావు వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఉప కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. అన్ని రికార్డులను పరిశీలించారు. ఔట్ పేషంట్స్ సర్వీస్ లను పరీక్షించి, జ్వర కేసుల నమోదును పరిశీలించారు. అనంతరం వేములకొండ ఆరోగ్య ఉప కేంద్రంలో పిల్లలకు టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన పిల్లలందరికీ టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిధ్, సూపర్వైజర్ లు ప్రవీణ్, అనురాధ, మరియమ్మ, ఏఎన్ఎం వినోద, సుస్మిత, కృష్ణ వేణి, సౌజన్య, రామలీల, కవిత, సూర్యకాంతం, పావని, నీరజ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన రాపర్తి సురేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు21 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కిందానికి చెందిన గుర్రం నరేష్ అనారోగ్యంతో మృతి చెందాడు.వారు నిరుపేద కుటుంబానికి చెందిన వారు విషయం తెలుసుకున్న స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,తక్షణం సాయం కింద 5000/-ఐదు వేల రూపాయలు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, చిలువేరు బుగ్గ రాములు, సికిలమెట్ల ప్రభాకర్, బిజెపి పార్టీ నాయకులు సూరపల్లి జవహర్,చెరుపల్లి లక్ష్మయ్య,అచ్చిని ప్రవీణ్,చిలువేరు శంకర్,చిలివేరు శీను,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**



చౌటుప్పల్,ఆగస్టు21 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలకు వెంటనే నూతన పట్టాదార్ పాస్ బుక్కులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యాలయంలో మండలం కమిటీ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బోయ యాదయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత 60,70 సంవత్సరాలుగా మండల పరిధిలోని తూప్రాన్ పేట, మల్కాపురం, ధర్మోజిగూడెం,పీపల్ పాడ్,చిన్నకొండూర్, సింగరాయ చెరువు, మందల్లగూడెం,ఎస్. లింగోటం గ్రామాలలో వివిధ సామాజిక తరగతులకు చెందిన వందలాదిమంది పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలియజేశారు.ఆ కాలంలో భూమిలేని పేదలందరికి ఆ నాటి ప్రభుత్వం భూములను పంపిణీ చేసి పట్టాలు ఇవ్వడంతో ఆ భూములను పైసా పైసా కూడేసుకుని రెక్కలు ముక్కలు చేసుకొని సాగులోకి తెచ్చి ఆ భూమి మీద ఆధారపడి బతుకుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు.కానీ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ధరణి పేరుతో వారందరికీ నూతన పాసుబుక్కులు ఇవ్వకుండా ఆపడంతో వారు ప్రభుత్వం నుండి అందించిన రైతు రైతు బంధు, ప్రమాదం జరిగినప్పుడు బీమా, బ్యాంకుల నుండి రుణాలు పొందలేకపోయారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మన్న పేదలు సాగులో ఉండి సేద్యం చేసుకుంటున్నా ప్రతి భూమికి పట్టాలు ఇవ్వాలని కోరినారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చే వరకు సేద్యం చేసుకుంటున్నా పేదలను సమీకరించి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించినారు.ఇంకా ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజి శ్రీనివాస్ చారి,మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య,మండల సహాయ కార్యదర్శి మానే సాలయ్య,ఉపాధ్యక్షులు పోట్ట వెంకటయ్య,కమిటీ సభ్యులు నత్తి నరేష్,యాట ముత్యాలు,సంఘం సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడి లేకుండా వ్యాపారం చేసే అవకాశం

రోజుకు 2-4 గంటలు పని చేయడం ద్వారా నెలకు 10000/-నుండి 10,0000/- లక్ష రూపాయలు సంపాదించుకునే అవకాశం -

3 తరాల వరకు సంపాదించుకునే అవకాశం

3-5 సంవత్సరాలు పార్ట్ టైం లేదా ఫుల్ టైం బిజినెస్ చేస్తే మూడు తరాల వరకు ఆదాయం వచ్చే అవకాశం

సర్వశ్రీ మల్లికార్జున్(క్రౌన్ డైరెక్టర్) చౌటుప్పల్,ఆగస్టు21 (నిజంన్యూస్):

ఎలాంటి పెట్టుబడి లేకుండా మీకున్న పరిచయాలతో "విస్టేజ్"అనే మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీలో ఎలాంటి రుసుము చెల్లించకుండా మీ పేరు నమోదు చేసుకుని రోజుకు 2-4 గంటలు పనిచేయడం ద్వారా నెలకు 10,000/-నుండి 100000/-లక్ష రూపాయల వరకు సంపాదించుకునే సువర్ణవకాశం ఉందని కంపెనీ క్రౌన్ డైరెక్టర్ సర్వశ్రీ మల్లికార్జున్ గారు తెలిపారు.బుధవారం ఆమె పత్రిక విలేకరితో మాట్లాడుతూ మా కంపెనీలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ అంటే మహిళలు,విద్యార్థులు, వ్యాపారస్తులు,రిటైర్డ్ ఉద్యోగులు,ఉద్యోగులు అదనపు ఆదాయం సంపాదించుకునే అవకాశం ప్రతి ఒక్కరికి కంపెనీ అవకాశం కల్పిస్తుందన్నారు.మీకు ఆదాయం ప్రారంభం అయిన తర్వాత "త్రీ జనరేషన్ ప్లాన్"అనగా మూడు తరాల వరకు మీకు,మీ పిల్లలకు,వారి పిల్లలకు మూడు తరాల వరకు ఆదాయం పొందే అవకాశం కంపెనీ కల్పిస్తుంది అన్నారు. ఆదాయం ప్రారంభం అయిన తర్వాత ఫుల్ టైం గా పని చేస్తూ దాదాపు నెలకు 100000/-ఒక లక్ష కు పైగా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉందన్నారు.మీరు చేస్తున్న పనికి ఎలాంటి ఆటంకం లేకుండా మీరున్న గ్రామంలో లేదా పట్టణంలో మీరు ఆదాయం సృష్టించుకునే అద్భుతమైన అవకాశం కంపెనీ కల్పిస్తుందన్నారు. ఇక్కడ చదువుతో సంబంధం లేదని, పెట్టుబడి లేకుండా జీవితంలో తమ కుటుంబ బాగోగులు చూసుకుంటూ ఏదైనా సాధించాలనే పట్టుదలతో కష్టపడే మనస్త్వత్వం ఉంటే జీవితంలో మీకుండే ఉన్నతమైన మీ కలలను సహకారం చేసుకునే అవకాశం కంపనీ కల్పిస్తుందన్నారు. ఆగస్టు 22 గురువారం ఉదయం 10:00 గంటలకు చౌటుప్పల్ మండలం కేంద్రంలోని షాపింగ్ కాంప్లెక్స్1వ అంతస్తు(పాత విష్ణు థియేటర్)నందు కంపెనీ సెమినార్ ఉంటుందని,ఈ సెమినార్ లో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోవాలని తెలిపారు.వివరాలకు 7989998527 నెంబర్ కు ఫోన్ చేసి తమ అభిప్రాయాలను తెలుపగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఆడెపు భాస్కర్,డాక్టర్ ఆకుల ఉప్పలయ్య,చామట్ల రాంబాబు,కూచిమల్ల భగవంత్,మండ్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ రుణమాఫీ వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది

డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం

సాంకేతిక కారణాల వల కొంతమంది రైతుల పేర్లు రుణమాఫీ జాబితాలో రాలేదని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సందర్శించారు.రికార్డులను పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సహకార సంఘాల్లో రుణాలు తీసుకున్న 89 ఎనభై తొమ్మిది వేల మంది రైతులకు రూ,500 ఐదు వేల కోట్ల రుణమాఫీ రావాల్సి ఉండగా 52,708 మందికి రూ,280 కోట్లు మాత్రమే వచ్చిందన్నారు.కొన్ని సాంకేతిక కారణాల వల్ల అర్హులైన కొంతమంది రైతులకు పేర్లు రుణమాఫీ జాబితాలో రాలేదన్నారు.అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వర్తింప చేసేందుకు ప్రభుత్వం గ్రామాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు.త్వరలో రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.సహకార సంఘాల ద్వారా రైతులకు ఇచ్చే పంట రుణాలు రూ,1లక్ష నుంచి1,50వేలకు పెంచినట్లు చెప్పారు.పాసుబుక్కులు లేకుండా,మార్టుగేజి చేయకుండా రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు.ప్రభుత్వం ఎన్ఎల్ఎం పథకం కింద ఇచ్చే 50 యాభై శాతం సబ్సిడీ రుణాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలన్నారు.చిరు వ్యాపారులకు సబ్సిడీ కింద ఇచ్చే పిఎంఈజిపి పథకం కింద రుణాలు ఇస్తున్నామన్నారు.సహకార బ్యాంకు ద్వారా ఎన్హెచ్బీ పథకం కింద పండ్లతోటలు,పందిరి సాగుకు రుణాలు ఇస్తున్నామన్నారు.స్వయం ఉపాధి కోసం యువతకు సీజీటీఎం పథకం కింద రూ. 2 రెండు కోట్ల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు.గ్రామీణ రైతులకు రూ.25 ఎరవ ఐదు లక్షల నుంచి 30 ముప్పై లక్షల వరకు హౌసింగ్ లోన్లు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

# తిరుమలగిరి సాగర్ పైలెట్ ప్రాజెక్టు భాగంగా సర్వే టీం లను పరిశీలించిన అడిషనల్ జిల్లా కలెక్టర్ శ్రీనివాస్...



తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 21(నిజం చెప్తాం న్యూస్‌బీ)–
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయి రెవిన్యూ భూ సమస్యలపై పైలెట్ ప్రాజెక్టు ఎంపీకగా చేసిన భాగంగా గత 15 రోజుల నుంచి మండలంలోని ఐదు టీములుగా సర్వే నడుస్తోంది. బుధ వారం నాడు తిమ్మాయిపాలెం గ్రామ శివారులో సర్వే నెంబర్ 70 సర్వే చేస్తున్న టీమ్ ను అడిషనల్ జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యధిక సర్వేలను పెంచి, ఎంజాయ్మెంట్ సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా పట్టా సర్వేలో ఉన్న సమస్యలను కూడా రికార్డ్ పరంగా మరియు ధరణి ప్రకారంగా ఉన్నవారిని చూసి పరిష్కారం చేయాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి శ్రీను వాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, రైతులు బుజ్జి రామారావు, సోమ, సీతా, దత్త, రాంబాబు, లక్ష్మా, సేవా, రాజశేఖర్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు


## ప్రభుత్వ ఆసుపత్రిలో పాముల కలకలం



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజంచెపుతాం):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పాములు కలకలం రేపుతున్నాయి .ప్రతిరోజు ఏదో ఒక సమయంలో హాస్పిటల్ లోపలికి పాములు రావడం సహజంగా మారింది. ఈ పాముల వల్ల ఆసుపత్రి సిబ్బంది,రోగులు తీవ్ర బ ౕ య ా ం దో ళ ౕ న ల క ౕ ు గురవుతున్నారు.వైద్య సిబ్బంది మాట్లాడుతూ వైద్యశాల ప్రాగణంలో గ్రామ పంచాయతీ సిబ్బందితో పిచ్చి మొక్కలు,చెత్త చెదారం లేకుండా పరిశుభ్రం చేయించాలని పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**కట్టెల పోలీస్ వెంకయ్య కుమారుడు కట్టెల రమ్య, బాలకృష్ణ**



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంసర్వేల్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కట్టెల పోలీస్ వెంకయ్య ,కుమారుడు కట్టెల రమ్య,బాలకృష్ణ,సర్వేల్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన శంకరాచారి,భార్య జయమ్మ , కుమార్తె శ్రావణి వివాహానికి 18000/- పద్దెనిమిది వేల రూపాయలు,ఒక క్వింటాల్ బియ్యం 6000/- ఆరు వేల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షబ్బీర్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్,గౌడ సంఘం ముస్తాదార్ ఎల్లంకి చంద్రయ్య,నారాయణపురం మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెరుకు నరేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుక్క స్వామి,ప్రధాన కార్యదర్శి గుండె రాజేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెర్ల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 21 (నిజంచెపుతాం):నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం నరేందర్,హైదరాబాద్ లో అనారోగ్యం కారణంగా మరణించారు.నారాయణపురం లో గుర్రం నరేందర్,మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నారాయణపురం కాంగ్రెస్ పార్టీ తరుపున 11,000 పదకొండు వేల రూపాయలు,ఉప్పల లింగస్వామి 5,000 ఐదు వేల రూపాయలు,కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బోనగిరి పట్టణంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు

**సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థుల మెడల్స్ వర్షం**



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 21 (నిజం చెపుతాం)
గత ఆదివారం బోనగిరి పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులు మెడల్స్ సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, ఈ రోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరాటే ఆత్మరక్షణకు మరియు ఆత్మవిశ్వాసానికి అవసరమని అన్నారు. అకాడమీ జాతీయ అధ్యక్షులు బూడిద సైదులు మాట్లాడుతూ, తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో సాధించిన విజయం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో రుణమాఫీ కోసం బి ఆర్ ఎస్ ధర్నా

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 21 (నిజం చెపుతాం)



మిర్యాలగూడ గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, ఆర్డీఓ కార్యాలయం ఎదురుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీ కోసం ధర్నా (నిరసన కార్యక్రమం) నిర్వహించబడుతుంది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఈ ధర్నా జరుగుతుంది. ఈ ధర్నా సందర్భంగా, మిర్యాలగూడ నియోజకవర్గ లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానీ రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ ఇవ్వాలని డిమాండ్ చేయబడుతుంది. అనంతరం, ఆర్డీఓ కి రుణమాఫీ కోసం విజ్ఞాపన పత్రం సమర్పించబడుతుంది. అందరూ: బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి జన్మదిన వేడుకలు



కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో
సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి జన్మదిన వేడుకలు మమ్మదదాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతూ సురేష్ యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రి లోని పేషంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా ఉండే నాయకుడు మునగాల రమణారెడ్డి,అని తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన ఉన్నత స్థానానికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మణ్,అందే నరేష్ యాదవ్,దూసరి వెంకటేశం,విడెం సాయి కిషోర్,షేక్ కైసర్,జక్కలి విక్రమ్ యాదవ్,మునగాల గోవర్ధన్ రెడ్డి,సింగం కృష్ణ,చౌటుప్పల్ వాస్తవ్యులు కిన్నె రవి,చుక్క నరసింహ్మ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసింది

**మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 21(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం,2 రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి,రైతులకు అండగా ఉందని ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిందని చిమిర్యాల మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని తెలియజేస్తూ,అందరికీ ప్రభుత్వం చెప్పిన గడువులోపు రుణాలు మాఫీలు జరిగాయని,చిన్న చిన్న సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు స్పందించి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. చిన్న సమస్యలను ప్రతిపక్షాలు కావాలనీ రాధాంతం చేస్తున్నాయని రైతులను గందరగోళానికి గురి చేస్తున్నాయని ఈ పద్ధతి మానుకోవాలని తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్స్ హెూటల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో నారాయణపురం గ్రామానికి చెందిన ఎం.డి కాజా అమానుద్దీన్,ఎం.డి ఫయాజ్, ల ప్రిన్స్ హెూటల్ ను నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు. అనంతరం ఉప్పల లింగస్వామి ని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఉప్పరగొని యాదయ్య,భూపని బలరాం,అంద యాదయ్య యాదవ్,చిలుకూరి శ్రీను,ఎండి మూసాఖాన్,భూషణ్,దూసరి వెంకటేష్ గౌడ్,గునిగంటి రాజు గౌడ్,సింగం కృష్ణ,విడం సాయి కిషోర్,పెద్దగోని రాజు గౌడ్, చెరుకుపల్లి శివ,ఎండి ఏయ్యా ఖాన్,అజార్,హర్షద్,వాజిద్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అందే నరేష్ యాదవ్
సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజంచెపుతాం) నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి,కి జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అందే నరేష్ యాదవ్, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలకు,ఏ ఆపద వచ్చిన మండలంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ఆర్థికంగా నిలబడే నాయకుడు మునగాల రమణారెడ్డి అని అందే నరేష్ యాదవ్,ఆయన గురించి కొనియాడారు. ముందు భవిష్యత్తులో రమణారెడ్డి ఉన్నత స్థితిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టుల ద్వారా నీటి విడుదల-ఎమ్మెల్యే బత్తుల



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 21 (నిజం చెపుతాం)
నిన్న రాత్రి నల్గొండ జిల్లా వీర్లపాలెం గ్రామంలోమిర్యాలగూడశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి లిఫ్ట్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది. వీర్లపాలెం, అడవిదేవుల పల్లి, ముది మాణిక్యం, బాలెం పల్లి గ్రామాలకు ఈ లిఫ్ట్ ద్వారా నీటి సరఫరా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులకు మేలైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లిఫ్ట్ ద్వారా విడుదలైన నీరు రైతులకు వ్యవసాయ అవసరాలకు మరియు గ్రామీణ ప్రాంతాల పట్ల మరింత మద్దతును అందిస్తుందని తెలిపారు.రైతులు ఈ నీటి విడుదలపై సంతోషం వ్యక్తం చేస్తూ, శాసనసభ్యుల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు

## భగవాన్ నాయక్‌ను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం హామీ



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 21(నిజం చెపుతాం).
మిర్యాలగూడ శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఇందిరమ్మ కాలనీ కి చెందిన భగవాన్ నాయక్‌ను గాంధీ హాస్పిటల్ నందు పరామర్శించారు. భగవాన్ కుటుంబ సభ్యులతో మరియు స్పెషలిస్ట్ డాక్టర్లతో చర్చిస్తూ, ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అవసరమైతే కార్పొరేట్ హాస్పిటల్లో కూడా వైద్యం చేపిస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం అందించాలని స్పష్టం చేయడంతో పాటు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, నేను మీకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మిట్టపల్లి వెంకటేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల లో సీట్ల సంఖ్య పెంచాలి



బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతాం న్యూస్

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ సంఘ హాస్టళ్ల సంఖ్య పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన సూర్యాపేటలోని సిపిఐ కార్యాలయం ధర్మ బిక్షం భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.... ఎంతోమంది పేద విద్యార్థులు ప్రైవేటు హాస్టల్స్ లో ఉండి చదువుకుంటున్నారని, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ హాస్టళ్ల సంఖ్య పెంచి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు చెల్లించాలని, అన్ని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 కాలేజీ హాస్టల్స్, అన్ని జిల్లాల్లో 5 కాలేజీ హాస్టల్ లో మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అదనపు సెక్షన్లు కేటాయించి సీట్లు ఇవ్వాలని పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించి విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన కోరారు.

గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం తాము అధికార%శీ% లో ఉన్న పది సంవత్సరాల కాలంలో, సంక్షేమ హాస్టలకు కనీస%శీ%, సున్నం కూడా వేయించలేదని, సంక్షేమ హాస్టల్లో కు రక్షిత మంచినీరు కానీ సరైన మరుగుదొడ్ల సదుపాయం కానీ కల్పించలేకపోయారని, హాస్టల్లో చదువుకునే బావి భారత పౌరుల పైన నాటి తెలంగాణ ప్రభుత్వం అత్యంత పాశవికంగా ప్రవర్తించిందని, కనీసం ఈ ప్రభుత్వమైనా, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థుల విద్యార్థుల ఆరోగ్య పట్ల వారి బాగోగుల పట్ల వారి వసతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు ఆయన వెంట విద్యార్థి సంఘం నేతలుకొమ్రరాజు వెంకట్, కత్తి సైదులు , %ణ%, నిఖిల్ చక్రవర్తి, జయంత్,, వై శివ, ఆర్ నరేందర్, బి సంతోష్, బి అశోక్, అకిరా నందన్ ధృతి పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్




ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థి ఉన్నత చదువుల కోసం 10,000/- సహాయం అందించారు

సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని విద్యానగర్ నందు 45 వ వార్డులో నివాసం వుంటున్న పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ ల కుమారుడు హైదరాబాద్ నాగోల్ లోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు బిటెక్ మొదటి సంవత్సరం చదవడానికి ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నాడు. వారు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ను కలిసి తమ కుమారుడి ఉన్నత విద్య కోసం ఆర్దిక సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అండగా వుంటూ తన వంతు సహాయం చేస్తున్న గండూరి క్రపాకర్ తనవంతు సహాయంగా 10,000/- లను విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ దంపతులకు అందజేశారు. వార్డులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో వుంటూ అవసరమున్న వారికి సహాయం అందించే మంచి మనసున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులకు వార్డు ప్రముఖులు ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు.

## సూర్యాపేట పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినాడు.. అట్టి మృతదేహం ప్రస్తుతం..



సూర్యాపేట్ ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట మార్చురీ నందు కలదు అట్టి వ్యక్తి వయసు 40 నుండి 45 సంవత్సరాల వరకు ఉంటుంది మృతదేహాన్ని గుర్తించిన వాళ్ళు సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్లో సంపాదిoచగలరని కోరుచున్నాము సంప్రదించవలసిన నెంబర్లు 8712686095లి

## పి. ఆర్. టి .యు .మండల శాఖ నూతన అధ్యక్షుడుగా యడవెల్లి సత్యనారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక.

ప్రధాన కార్యదర్శిగా మాతంగి సైదులు ఎంపిక .

పి ఆర్ టి యు జిల్లా శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన ఎంపిక జరిగింది.

నేరేడు చర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

పి .ఆర్. టి .యు.నేరేడుచర్ల మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని మండల శాఖ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన శ్రీ చైతన్య స్కూల్ ఆవరణ యందు జరిగినది ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి చింత రెడ్డి రామలింగారెడ్డి ఎన్నికల నిర్వహకులు కే రమేష్ జె పురుషోత్తం గారు హాజరైనారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమావత్ దీప్లా నాయక్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు దీనికి అందరూ ఆమోదం తెలిపారు తదనంతరం పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులుగా యడ వెల్లి సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు మండల అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి మండల మహిళా ఉపాధ్యక్షురాలు బడావత్ విజయ మండల కార్యదర్శి ధరావత్ నాగయ్య మండల మహిళా కార్యదర్శి ఒంటెద్దు నాగవాణి ఎన్నుకోబడినారు .ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ప్రాథమిక సభ్యులందరూ మండల నూతన బాడీకి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ ఎన్నికకు సహకరించిన పిఆర్టియు సభ్యులందరికీ నేరేడుచర్ల పిఆర్టియు మండల శాఖ పక్షాన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల జిహెచ్ఎం బట్టు మధుగారు హుజూర్నగర్ మండల అధ్యక్షులు వేముల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు కే సైదులు హుజూర్నగర్ డివిజన్ నాయకులు మన్నెం వెంకట్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రిటైర్డ్ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ నాయని సుధాకర్ మూలగుండ్ల వెంకట్ రెడ్డి చందమల్ల వెంకన్న దాసరి శ్రీనివాస్ కొండయ్య జయప్రకాశ్ రెడ్డి కృష్ణారెడ్డి కే ప్రసాద్ ఎన్ విజయ్ కుమార్ కే వెంకట్ రెడ్డి గోపా మహిళా ఉపాధ్యాయులు అనసూర్య ఎం జ్యోతి పద్మజ నూర్జహాన్ జమీల జి కవిత సంధ్య స్వాతి పి రవి యాదయ్య నగేష్ సత్యనారాయణ బి పుల్లయ్య బి వెంకటేశ్వర్లు కొండయ్య పి శ్రీధర్ నాగమణి గుండ్రెడ్డి సైదిరెడ్డి ఎన్ శ్రీనివాస్ నాగ శంకర్ పాల్గొన్నారు పి ఆర్ టి యు మండల నూతన అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నా నియమాకానికి సహకరించిన పి .ఆర్ .టి .యు మండల శాఖ సంఘం సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

## ముసి పరిసర ప్రాంత వాసులకు అలెర్ట్

### ఇన్ఫర్మేషన్....

సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతాం న్యూస్

సోలిపేట మూసి ప్రాజెక్ట్ కి రెండు మూడు రోజులుగా హైదరాబాదులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సుమారు 4000 క్యూసెక్కుల వరద ప్రవాహం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుంది. దీని కారణంగా ప్రాజెక్టు ఇప్పటికే నిండి ఉన్నందున 3 గేట్లు ఎత్తి ఈరోజు మధ్యాహ్నం 3 గంటలకు సుమారు 4000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.దయచేసి రైతులు పశువుల ను నిర్లక్ష్యం గా వదలి పెట్టారాదుసెల్ఫీ వ్యామొహం తో ప్రాణాల మీదకు తెచ్చుకో వలదు నీటి ప్రవాహం వద్ద సెల్ఫీ లు ప్రమాదకరం

## కాంగ్రెస్ పార్టీలో నాకు 30 ఏళ్ల చరిత్ర ఉంది నేను పార్టీ మారలేదు కొడిదల రాంబాబు



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 21 నిజం చెపుతాం:

కాంగ్రెస్ పార్టీలో నాకు 30 ఏళ్ల చరిత్ర ఉంది నేను పార్టీ మారలేదని కొంతమంది వ్యక్తులు కావాలని నేను బిఆర్ఎస్ పార్టీ అని కొన్ని పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం సబబు కాదని బుధవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో కోడిదల రాంబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాజీ మార్కెట్ కమిటీ తూముల భుజంగరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు ఆదేశానుసారము పార్టీ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొనే వాడినని నా శ్రమను గుర్తించి మండల యువజన కాంగ్రెస్ కమిటీ లో అవకాశం కల్పించారని, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షునిగా ప్రస్తుతం కొనసాగుతున్నానని, అనంతారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ నుండి రెండు పర్యాయాలు వార్డు నెంబర్ గా ఎన్నిక కావడం జరిగిందని ఆయన అన్నారు. నాపై కొంతమంది వ్యక్తులు కావాలని తప్పుడు ప్రకటనలు చేస్తూ నాపై అపనిందలు వేయటం అసత్య ప్రచారాలు చేయటం మంచిది కాదని నేను బి ఆర్ ఎస్ భారత రాష్ట్ర సమితి అని తప్పుడు ప్రకటనలు దినపత్రిక లకు ఇచ్చినారని నాకు సమాజములో గౌరవ మర్యాదలు బంగం కలిగే విధంగా రాయించినవారు కాంగ్రెస్ పార్టీలో తప్ప మరే ఇతర పార్టీలో నాకు సభ్యత్వం ఉన్నదో రుజువు చేయాలని ఆయన డిమాండ్ చేసినారు సమాజంలో ఎవరి గౌరవ మర్యాదలు ఏమిటని ప్రజలకు తెలుసునని అసత్య ఆరోపణలు చేసేవారు ఇప్పటికైనా నిజనిర్ధారణ తెలుసుకొని మాట్లాడాలని నాపై వచ్చిన ఆరోపణలు నిజం లేదని ఆయన ఖండించారు.

## మూసి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మూసికి వరద నీరు

సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

మరి కాసేపట్లో మూసి గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల చేసిన మూసి అధికారులు

మూసి ప్రాజెక్టు 2,7,8 క్రస్ట్ మూడు గేట్లను ఒక ఫీట్,మేర ఎత్తిన క్రస్ గేట్లు

మూసి దిగువ ప్రాంత ప్రజలు అప్రపత్తంగా ఉండాలని ఆదేశాలు జారీచేసిన అధికారులు



## బి.సి ల కోసం బి.సి న్యాయవాదులు పోరాడాలి..ఐ ఎల్ పి ఎ నాయకులు సాయిని నరేందర్




సూర్యాపేట అగస్ట్ 21 నిజ%శీ% చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట బార్ లో వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ

బి.సి హక్కుల కోసం చట్టం, న్యాయం, రాజ్యాంగం తెలిసిన బి.సి న్యాయవాదులు పోరాడాలని ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ అన్నారు. బి.సి హక్కుల సాధన ఉద్యమంలో బి.సి న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25 న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బి.సి న్యాయవాదుల సదస్సును పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యపేట బార్ అసోసియేషన్ లో బార్ ప్రధానకార్యదర్శి డి మల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బి.సి ప్రజలను ఇంకా మనుషులుగా గుర్తించడం లేదని, జనగణన కోసం 70 ఏండ్లుగా ఎన్ని పోరాటాలు చేసినా నేటికీ బి.సి జనాభా లెక్కలు చేయడం లేదని, జనాభా లెక్కలు చేయకుండా బి.సి లకు రిజర్వేషన్లు పెంచి కోర్టులల్లో వీగిపోయేలా చేస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలంలో జరిగిన జనగణన తర్వాత ఇప్పటికీ జనగణన జరగలేదని, కుల జనగణన, చట్టసభల్లో బి.సి వాటా సాధన ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో కుల జనగణన – ఒబిసి ల అభివృద్ధి, జనాభా దామాషా ప్రకారం అవకాశాలు – సామాజిక న్యాయం, మహిళా కోటాలో బి.సి మహిళా వాటా, బి.సి ఓటర్ల బానిసత్వం – పాలక వర్గాల ధోరణి అనే నాలుగు అంశాలపై ప్రముఖులైన బి.సి కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, కర్ణాటక హై కోర్టు న్యాయవాది ఎస్ బాలన్, పూనే న్యాయవాది వాసంతి నల్వడా, ప్రొఫెసర్ సింహాద్రి, మధ్యప్రదేశ్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ లాంటి వారు ఈ సదస్సులో బి.సి ల స్థితిగతులు, భవిషత్ ఉద్యమం పట్ల ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యపేట బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి మల్లయ్య మాట్లాడుతూ దేశంలో దోపిడీకి గురవుతున్న మెజార్టీ సమాజం ఐక్యతతో ముందుకు సాగినప్పుడే హక్కుల సాధించవచ్చని ఆ దిశగా ఐ ఎల్ పి ఎ చేస్తున్న కృషి చాలా గొప్పదని అన్నారు. ఈ నెల 25 న హైదరాబాద్ లో జరుగు ఒబిసి న్యాయవాద సదస్సులో న్యాయవాదులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది హస్సేన్ మాట్లాడుతూ బహుజన సమాజంలో మెజార్టీ ప్రజలైన బి.సి హక్కుల కోసం ఎన్ని పోరాటాలు జరిగినా, ఎన్ని నివేదికలు సమర్పించినా, ప్రధాన రంగాలైన న్యాయ వ్యవస్థ, రాజకీయ, ఆర్థిక వ్యవస్థల్లో నేటికీ బి.సి లకు అన్యాయం జరుగుతుందని అన్నారు. సామాజిక న్యాయ సమరంలో న్యాయవాదులు ముందుండాలని, బి.సి సమాజం ఐక్యతగా సాగి చట్టసభల్లో, న్యాయ వ్యవస్థలో వారి వాటా వారు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు మాధవ కృష్ణ, పూస మల్లేష్, భిక్షమయ్య, సూర్యాపేట న్యాయవాదులు టి హాసేన్, రేగటి శంకరయ్య, వి సత్యనారాయణ పిళ్ళై, కాకి రాంరెడ్డి, కొంపెల్లి లింగయ్య, కోక రంజిత్ కుమార్, బి అనిల్, ఎల్ సుభాషిణి, చందన, అశోక్, అనిల్ కుమార్, సుధాకర్, పరమేష్, బాగాల నరసింహ, బి వెంకట్ రత్నం, ఎ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్



సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థి ఉన్నత చదువుల కోసం 10,000/- సహాయం అందించారు

సూర్యాపేట జిల్లా కేంద్రం లోని విద్యానగర్ నందు 45 వ వార్డులో నివాసం వుంటున్న పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ ల కుమారుడు అవినాష్ హైదరాబాద్ నాగోల్ లోని శ్రేయాస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు బిటెక్ మొదటి సంవత్సరం చదవడానికి ఆర్దికంగా ఇబ్బందులు పడుతున్నాడు. వారు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ను కలిసి తమ కుమారుడు అవినాష్ ఉన్నత విద్య కోసం ఆర్దిక సహాయం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రజలకు ఎల్లవేళలా అండగా వుంటూ తన వంతు సహాయం చేస్తున్న గండూరి క్రపాకర్ తనవంతు సహాయంగా 10,000/- లను విద్యార్థి తల్లిదండ్రులు పిల్లలమర్రి రేణుక శ్రీనివాస్ దంపతులకు అందజేశారు. వార్డులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో వుంటూ అవసరమున్న వారికి సహాయం అందించే మంచి మనసున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులకు వార్డు ప్రముఖులు ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-
AAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAAA

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంధానకర్తగా గవర్నర్ విధులు





నరేంద్ర మోడీ నాయకత్వాన.. గవర్నర్లకు గుర్తింపు

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 21 నిజం చెపుతాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి అనుసంధాన కర్తగా పనిచేయడమే గవర్నర్ బాధ్యత. అని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి హాజరు కాగా నియోజకవర్గ జిల్లాపరంగా వివిధ కుల సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 40 సంవత్సరాలకు పైగా భారతీయ జనతా పార్టీలో కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర జాతీయ నాయకుల వరకు ఎదిగానని తెలిపారు. గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినట్లు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వన ప్రస్తుతం త్రిపుర గవర్నర్గా పనిచేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్రిపురలో 60 శాతం పైగా అడవులు ఉంటాయని గ్రీన్ ఏరియా కనబడుతున్నాయి అన్నారు .32 శాతం ట్రావెల్స్ ఉంటారని ప్రత్యేకంగా వారికి పాఠశాలలు ట్రైబల్స్ ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని అన్నారు. మూడు వైపులా బంగ్లాదేశ్ ఉంటుందని, ఎల్లవేళలా వారికి మనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా ఉంటూ అధికారులతో ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు రాష్ట్రాల సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని అన్నారు ఈ ప్రాంత వాసి కాబట్టి ఈ ప్రాంతానికి మొట్టమొదటిసారిగా గవర్నర్ హోదాలో వచ్చానని చాలా సంతోషంగా ఉందని మీరందరూ చూపెట్టిన ప్రేమ అనురాగాలు జీవితాంతం మర్చిపోలేని అన్నారు ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు బీజేవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు జిల్లా అధ్యక్షులు భాగ్యరెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు కడియం రామచంద్రయ్య రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా జిల్లా నాయకులు కాపు రవి మండల అధ్యక్షులు గాజుల మహేందర్ వివిధ సంఘాల నాయకులు, జర్నలిస్టులు ఓరిగంటి సత్యనారాయణ పాలవరపు సంతోషి లక్ష్మారెడ్డి బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు..

## ముసి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తాసిల్దార్ లాలూ నాయక్



పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 21 నిజం చెపుతాం:

ముసి పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ బుధవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపినారు మూసి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మూసికి వరద నీరు తీవ్రంగా వస్తున్నందువలనమూసి గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసినారని అనాజిపురం, నారాయణ గూడెం, దుబ్బ గూడెం, మద్రిగూడెం, గ్రామాల ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలనిమూసి ప్రాజెక్టు 2,7,8 క్రస్ట్ మూడు గేట్లను ఎత్తి దిగువకు నీరు వదులుతున్నారనిమూసి దిగువ ప్రాంత ప్రజలు అప్రపత్తంగా ఉండాలని పశువులను గేదెలను రైతులు వదిలి పెట్టవద్దని ప్రజలు పిల్లలు పెద్దలు ఎవ్వరు కూడా ముసులోకి వెళ్ళవద్దని ఆయన ప్రజలను కోరినారు.

## అబ్దుల్ కలాం డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ



పెన్ పహాడ్ ఆగస్టు 21 నిజం చెపుతాం:అబ్దుల్ కలాం డ్రిం ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీల పంపిణీ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట పెన్పహాడ్ ఉమ్మడి మండల విద్యాధికారి నకిరేకంటి రవి అధ్యక్షతన జరిగిన అబ్దుల్ కలాం డ్రీమ్ కోర్స్ ఫౌండేషన్ డైరీల పంపిణీ జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరీ రాసే అలవాటు చక్కని వ్యక్తి కరణ సామర్థ్యం ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దారితీస్తుందని ఎక్కువ మార్కులు సాధించిన వారి కంటే వ్యక్తీకరణ నైపుణ్యం ఉన్న వారికే ఉజ్జల భవిష్యత్తు ఉంటుంది అన్నారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా సెక్టోరల్ అధికారి శ్రీ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ డైరీ రాసే అలవాటు ద్వారా విద్యార్థులు క్రమక్రమంగా పొరపాట్లు తగ్గించుకొని నైపుణ్యాలను పెంపొందించుకో కలుగుతారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ డి కృష్ణ ప్రసాద్ సంధాన కర్త శ్రీమతి ఎమ్ పవిత్ర ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి



సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

యువత స్వశక్తితో ఎదగాలని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రా%శీ%రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్లో ఏర్పాటుచేసిన వైఎస్ ఇంజనీరింగ్ వర్క్స్ షాపును ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువత అవకాశాలను అందిపుచ్చుకొని తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలే కావాలంటూ ఎదురు చూడకుండా తనలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగుతీస్తూ నచ్చిన రంగాల్లో యువత ముందడుగు వేయడం అభినందనీయం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం వ్యాపార కూడలిగా మార్పు చెందుతుందని అనేక అవకాశాలు జిల్లా కేంద్రంలో లభిస్తున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ వర్క్స్ లో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ వినియోగదారుల మనల్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేనారెడ్డి, కౌన్సిలర్ వేములకొండ పద్మ , వైఎస్ ఇంజనీరింగ్ వర్క్స్ నిర్వాహకులు హరీష్ ,నాయకులు తన్వీర్, నాగరాజు, నగేష్ పాల్గొన్నారు

## డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు



ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు.

నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్ ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల 21(నిజం చెపుతాం న్యూస్):

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై అవగాహన సదస్సు విద్యార్థుల చదువు విద్యార్థులకు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుంది చదువుకుంటే విద్యార్థులు ప్రయోజకులవుతారు కొన్ని దుష్టశక్తులు విద్యార్థులకు డ్రగ్ అలవాటు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి వాటిని విద్యార్థులే డ్రగ్స్ చెక్ పెట్టాలని స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు డ్రగ్స్ నిర్మూలన చేసి అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకొని వారిని జైలుకు తరలించడం జరుగుతుంది

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సైదులు కళాశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు

## త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి కి ఆత్మీయ సన్మానం



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్ కేంద్రం

త్రిపుర రాష్ట్ర గవర్నర్ గా నల్లు ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా తుంగతుర్తి కి విచ్చేసిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నల్లు ఇంద్రసేనారెడ్డి బిజెపి లో 40 సంవత్సరాలకు పైగా అంకితభావంతో పనిచేసి ఎన్నో ప్రజా పోరాట ఉద్యమాలలో పాల్గొని భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు... విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాడిన వ్యక్తి ఇంద్రసేనారెడ్డి .. ఒక సామాన్య కార్యకర్తను భారత ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి త్రిపుర రాష్ట్ర గవర్నర్ గా నియమించినందుకు భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా పక్షాన, వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం..నల్లు ఇంద్రసేనారెడ్డి పుట్టి పెరిగిన ప్రాంతం తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా సహకారం అందించేలా కృషి చేయాలని కోరారు అనంతరం బిజెపి జిల్లా, మండలాల నాయకులు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి కి పూల బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు, సంకినేని వరుణ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, అసెంబ్లీ కన్వీనర్లు కాప రవికుమార్, కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి పల్స మల్సూర్ గౌడ్ , మండల అధ్యక్షులు గాజుల మహేందర్, జిల్లా నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, అంబల్ల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రక్త దానం ప్రాణ దానం బైరు వెంకన్న గౌడ్




సూర్యాపేట ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ ఉపాధ్యక్షులు ఆలవాల నందకిషోర్ అన్నారు బుధవారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నెల 22న జరిగే చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్త దాన శిఖరాన్ని ప్రారంభించారు

## సీఎం రేవంత్ రెడ్డి ది రైతు వ్యతిరేక ప్రభుత్వం... ఒంటెద్దు నరసింహారెడ్డి ..

సూర్యాపేట జిల్లా ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% న్యూస్

హుజూర్నగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి సమావేశం...

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహారెడ్డి.. రుణమాఫీ పేరుతో రైతుల్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా. కేటీఆర్ ఇచ్చిన ఆగస్టు 22వ తారీకు నిరసన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసిన ఒంటెద్దు నరసింహారెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న.. అన్ని మండలాల బిఆర్ఎస్ నాయకులు..సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడి ఒంటెద్దు నరసింహారెడ్డి..

రుణమాఫీ పేరుతో రైతుల్ని మోసం చేసిన రేవంత్ సర్కార్కు కాలం దగ్గర పడిందని అన్నారు..ఓ సీఎం స్థాయి వ్యక్తి ఒక బజార్ రౌడీలా చిల్లర మాటలు మాట్లాడుతూ,, అసభ్య పదజాలంతో విద్యార్థుల ముందే అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం... ఆయన నిజ స్వరూపానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు..

ఆరు గ్యారెంటీలు అని చెప్పి యావత్ రైతాంగాన్ని ఆరడుగుల గోతు తీసి పాతిపెట్టిందని.... నీటి కోసం కరెంటు కోసం గత పదివేలలో ఎన్నడూ ఒక్క రైతు కూడా రోడ్డు ఎక్కలేదని,, ప్రస్తుతం గ్రామ గ్రామాన సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా రైతులు స్వచ్ఛందంగా రోడ్లెక్కి నిరసన తెలుపుతున్నారని అన్నారు..

రేపు జరగనున్న నిరసన కార్యక్రమానికి రైతులు కూడా స్వచ్ఛందంగా తరలి వస్తారని ,, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి విధానాలను వ్యతిరేకిస్తూ తగిన బుద్ధి చెప్తారని అన్నారు.. రుణమాఫీ అంటూ రైతుల్ని మోసం చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి గ్రామ గ్రామాన వ్యతిరేకత ప్రారంభం అయింది.... రైతులను మోసం చేసినందుకుగాను రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడూ పోరాటం చేస్తూనే ఉంటుందని అన్నారు... కేటీఆర్ గారి పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు..

## డిసిసిబి జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సత్కరించిన రాచకొండ రమేష్ బాబు



సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 21 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పిఎసిఎస్ బ్యాంకు కార్యాలయాన్ని మొట్టమొదటిసారిగా సందర్శించడానికి వచ్చినఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు.

## నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జ్వరం సర్వే నిర్వహిస్తున్న వైద్య బృందాలు



**మండల వైద్యాధికారి ఇజ్రత్ ఉన్నిసా**

నాంపల్లి,ఆగస్టు 21 (నిజం చెపుతాం):సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పసునూరు పల్లె దవఖాన డాక్టర్ దువ్వా నవీన్ నాంపల్లి మండల పరిధిలోని చల్లవానికుంటలో మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ గారి ఆదేశాల మేరకు జ్వరం సర్వే నిర్వహించారు. అదేవిధంగా ఆ గ్రామంలోని 50 యాభై ఇండ్లకు తిరిగి జ్వరం సర్వే నిర్వహించి,మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఆశా వర్కర్లు అంజమ్మ,రజిత,పద్మ,చెన్నమ్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకి వ్యతిరేకంగా భారత బంద్



ప్రకాశం జిల్లా త్రిపురాంతకంలో మండలంలో బుధవారం మాల మహానాడు, డా. బి ఆర్ అంబేద్కర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో భారత్ బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన వ్యక్తం చేశారు, వర్గీకరణ వద్దు – ఐక్యతే ముద్దు అనే నినాదంతో ముందుకు సాగారు, ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధంగా ఇచ్చారని ఇది చల్లదని అన్నారు, ఆర్టికల్ 341 ప్రకారము వర్గీకరణ పార్లమెంట్ 13 మెజార్టీతో ఆమోదం తెలిపితే దాన్ని కోర్టు అంగీకరించి తర్వాత వర్గీకరణ చేయండి, అయితే మోడీ ప్రభుత్వంలో ఈ చందస్సు ధర్మాసనము 7 మంది జడ్జీలతో రాజ్యాంగానికి విరుద్ధంగా జడ్జిమెంట్ ఇచ్చారు, దీనివల్ల భారత దేశంలో వెనకబడిన తరగతులకు చిచ్చు పెట్టినట్లు అయింది, మాలలు 80 శాతం బీదర్కంలో ఉండారు, ఇది గుర్తించని ప్రభుత్వము ఈ వర్గీకరణకి ప్రోత్సాహించింది. అయ్యా సర్వోన్నత న్యాయమూర్తులారా మీరు గమనించండి, రాజకీయాలు ఐదు సంవత్సరాలు ఉంటాయి పోతాయి, అయితే మీరు ఇచ్చే తీర్పు వందల సంవత్సరాలు నిలబడిపోతాయి, మీరు రాసే ప్రతి అక్షరము సామాన్య ప్రజలు తలరాతలు మారుతాయి, రాబోయే తరాలకి దళితులు రాతలు మారిపోతాయి, అందుకే మాలల్లారా మేలుకోండి ఇకనైనా ఐక్యంగా ఉండి మన కార్యక్రమాలు జయప్రదం చేసుకోవాలని ఇదే విధంగా వర్గీకరణ పెడితే క్రిమి లేయర్ వల్ల మన జాతి ఇంకా వెనక్కి వెళ్ళి పోతాదని అన్నారు, త్రిపురాంతకం పట్టణంలో గవర్నమెంట్ స్కూలు, ప్రైవేట్ స్కూలు, బ్యాంకులు, తపాలా కార్యాలయం, షాపులు అన్ని మూసివేసి బస్సులు నిలిపివేసినారు. ఈ కార్యక్రమంలో బొందలపాటి బాల నాసర్, శాంతారావు, చిన్న వెంకట స్వామి, కర్ణమాల కోటి, రాజేంద్ర ప్రసాద్, రామారావు, వినయ్ అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన అర్బన్ పోలీసులు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21– ఆగస్టు

గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పొన్నూరు అర్బన్ ఏఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. త్రిబుల్ రైడింగ్, స్పీడ్ రైడింగ్, లైసెన్సు లేని వాహనాలను గుర్తించి ఐదుగురికి జరిమానాలు విధించారు. వాహనదారులు తప్పక ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని అలానే హెల్మెట్లు ధరించి వాహనాలు నడపాలని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధిస్తామన్నారు.

## పొన్నూరులో భారత్ బంద్ విజయవంతం.





ఎస్సీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాల సంఘాల జేఏసీ పిలుపుమేరకు దేశ వ్యాప్త బంద్ లో భాగంగా.

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)21– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందును నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ వద్ద రాస్తారోకో నిరసన తెలిపారు.అనంతరం మాల మహాసభ రాష్ట్ర నాయకులు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు బ్రాహ్మణవాదానికి మద్దతు గా ఎస్సీ వర్గీకరణ చేసిందని ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ వైఖరి పై ఆయన మండిపడ్డారు. పట్టణంలోని అన్ని వ్యాపార సముదాయాలను ప్రభుత్వ,, ప్రైవేటు విద్యా సంస్థలను మూఇంచి వేశారు.పట్టణ ప్రజలు,అన్ని వ్యాపార సంస్థల వారు బంద్ కు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో ఫ్రెషర్స్ డే వేడుకలు




పార్వతీపురం ఆగష్టు 21(నిజం చెపుతాం ప్రతినిధి) :

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలోని జోగింపేట డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటపాటలతో కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. పాఠశాల ప్రిన్సిపాల్ మధు బాబు విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందే దిశగా కృషి చేయాలనీ, లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. ఈశ్వరరావు, డి. రాజారావు, సూపరింటెండెంట్ ఎస్. బలరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను సందర్శించిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు.









నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)21– ఆగస్టు

గుంటూరు జిల్లా, పొన్నూరు టిడ్కో హౌసింగ్ సందర్శన సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ముందుగా లబ్ధిదారులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారుప్రధాన సమస్యలైన నీరు పారిశుధ్యంపోలీస్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశారు

ప్రతి బ్లాక్ ను తనిఖీ చేసి అక్కడ ఉన్న సమస్యను పరిష్కరించాలని సూచించారు

నీళ్ళ టాప్ లు వదిలేసి బయటకు వెళ్ళే కుటుంబాల వారికి ఒకటి,రెండు సార్లు చెప్పి అప్పటికి వారిలో మార్పు రాకపోతే వాళ్ళ టాప్ లను డమ్మి వేయమని సూచించారుటిడ్కో ఇళ్ళలో 400 ఇళ్ళ వరకు ఇతరులు ఆక్రమించుకున్నారని నా దృష్టికి వచ్చిందిప్రతి ఫ్లాట్ లో ఓనర్ ఉంటున్నాడాఅద్దెకు తీసుకున్న వాళ్ళు ఉంటున్నారా అని తనిఖీ చేయాలని సూచించారుఎవరైనా ఫ్లాట్ లో ఉండకుండా అద్దెకు ఇస్తే ఆయా ఫ్లాట్ లను అధికారులు వెనక్కి తీసుకుంటారని తెలిపారు

ఎవరైనా ఆ ఫ్లాట్ లను కొనుక్కున్న అది చెల్లుబాటు కాదని, ఆయా ఫ్లాట్ లను మున్సిపాలిటీ వెనక్కి తీసుకుంటుందని ఆయన హెచ్చరించారుఏజన్సీ వాళ్ళు టిడ్కో హౌసింగ్ వద్ద కనీస సౌకర్యాలైన నీళ్ళు, వీధిదీపాలు, పరిసరాల పరిశుభ్రత తదితరాలను పర్యవేక్షించాలని సూచించారుఇంకా రిజిస్ట్రేషన్ కానీ ఫ్లాట్లకు సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారుబ్యాంకర్లతో సంబంధించిన సమస్యలను బ్యాంకర్లతో మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాంపోలీసులు కూడా ప్రతిరోజూ పెట్రోలింగ్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమైనా ఉంటే విధివిధానాలు వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారుఇక్కడ అన్ని కులాల మతాల వారు నివాసం ఉంటున్నారుఅందరూ కలసికట్టుగా ఉండాలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం–జనసేన–బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలుఅభిమానులు టిడ్కో గృహాల లబ్ధిదారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## సుభాని వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత.



**అనారోగ్యంతో బాధపడుతున్న ఓ దినపత్రిక విలేఖరి సుభానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని**

నిజం న్యూస్ (బాపట్ల రిపోర్టర్)21– ఆగస్టు

బాపట్ల జిల్లా : ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు.అనారోగ్యంతో బాధపడుతు గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ సుభాని కి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను బుధవారం అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ పత్రికా విలేఖరిగా ఎందరు పేదల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించిన సుభాని అనారోగ్యం బారిన పడటం బాధాకరమైన విషయం అన్నారు. తమ స్నేహితుల సహాయ సహకారాలతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలను వైద్య ఖర్చులకు అందించామని వివరించారు. విలేఖరిగా చేస్తూ అనారోగ్య బారిన పడిన విషయం తెలుసుకున్న మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివ నారాయణ, వివిధ రకాలుగా సుభాని వైద్య ఖర్చులకు నగదు అందజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరగా అనారోగ్య బారినపడిన సుభాని కోరుకుని ఇంటికి రావాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్దిబోయిన గోపి కార్యదర్శి బత్తుల సురేష్,ట్రేజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు భీమా కోటేశ్వరరావు, బొగ్గవరపు శివ,యాశం రాజ రమేష్,బుర్ర వసంతరావు, ఓటికుండల లక్ష్మణరావు,బుర్ల సురేష్, బండి శ్రీనివాసరావు, పులిపాటి అమ్మయ్య,విన్నకోట శ్రీనివాసరావు,తన్నీరు గోపి తదితరులు పాల్గొన్నారు.

## 23న పంచాయతీలో గ్రామ సభలు



పార్వతీపురం, ఆగష్టు21( నిజం చెపుతాం ప్రతినిధి) : అన్ని పంచాయతీలలో 23వ తేదీన గ్రామ సభలు నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గ్రామ సభ నిర్వహణకుగాను ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్ని పంచాయతీలలో ఈ నెల 23న గ్రామ సభలను పారదర్శకంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను, వాటి వివరాలను పంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ గ్రామసభ, వార్డు సభల సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతుందన్నారు. గ్రామసభల్లో పలు పథకాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు, పనులకు ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్రామ సభల నిర్వహణలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వేతనాలు పొందేవారి హక్కులు, అర్హతలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఇప్పటికే మంజూరు చేసిన, పురోగతిలో ఉన్న పనులను గ్రామ సభల్లో చదివి ప్రజలకు వివరించడం జరుగుతుదన్నారు. 2024–25 సంబంధించి కొత్త పనులు గుర్తించి వాటి అమలు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని, సోషల్ ఆడిట్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలను సజావుగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ అనుబంధ పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుందన్నారు. కొత్తగా ఫీడర్ కాలువ నిర్మించుటకు,కొత్త పంట కాలవ నిర్మాణం, పొలం గట్లపై మొక్కల పెంపకంపై అవగాహన, రైతుల భూముల్లో ఫార్మ్ పాండ్ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు, వ్యక్తిగత భూములలో భూమి అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వ్యక్తిగత భూములలో బెంచ్ టెర్రసింగ్ నిర్మాణం చేసేలా చూసుకోవాలని,రైతుల భూముల సరిహద్దు కందకాలు నిర్మించుట కొరకు, వ్యక్తిగత భూములలో వ్యవసాయ బావి నిర్మాణం చేపట్టాలని, పండ్ల తోటలలో రింగు ట్రెంచుల నిర్మాణం, పండ్ల తోటల్లో భూసార సంరక్షణ కందకాలు త్రవ్వడం, రైతుల భూములలో గడ్డి పెంపకం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పశువుల షెడ్ల నిర్మాణం, గొర్రెల షెడ్ల నిర్మాణం, కోళ్ళ ఫారాల నిర్మాణం, పట్టుపురుగుల షెడ్ టైపు %×%, పట్టుపురుగుల షెడ్ టైపు %××%, ఎం ఐ ట్యాంకుల పునరుద్ధీకరణ పనులు చేపట్టాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ట్యాంక్ సరిహద్దు చుట్టూ కందకం తవ్వి మొక్కలు పెంచడం, ప్రభుత్వ సంస్థలలో సరిహద్దు కందకాలు, వ్యక్తిగత భూములలో పండ్ల, పూల తోటల పెంపకం, మల్బరీ తోటల పెంపకం, పండ్ల మొక్కల నర్సరీలు పెంచడం, మునగ నర్సరీల పెంపకము, టేకు,ఇతర అటవీ జాతి మొక్కల నర్సరీలలో పెంపకం, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు పెంపకం, కొండ ప్రాంతాలలో మొక్కల పెంపకం, రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకం, కెనాల్ గట్ల పైన మొక్కలు పెంపకం, కమ్యూనిటీ భూముల్లో బ్లాక్ ప్లాంటేషన్, పంట కాలవలో పూడిక తీయుట వంటి పనులను గుర్తించి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం : నారా లోకేష్



రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ నారా లోకేష్ బాబు గారిని ఉండవల్లి నివాసంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గారు మర్యాదపూర్వకంగా కలిసారు...ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు గారు మంత్రి నారా లోకేష్ గారిని దోర్నాల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థల, భవనం మరియు హాస్టల్ నిర్మాణానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు...త్రిపురాంతకం శ్రీ బాలత్రిపురసుందరీ దేవి అమ్మవారి సన్నిధిలోని సాగర్ కాలువ డబుల్ రోడ్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని కోరారు... నియోజకవర్గంలోని అన్ని చెంచు గూడెంలలో రోడ్లు, మౌళిక వసతుల కల్పన కోసం కృషి చేయాలని కోరడమైనది...ఎరిక్షన్ బాబు గారి వినతులను నారా లోకేష్ బాబు గారు సానుకూలంగా స్పంచింది వినతులను పరిష్కరించి యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు...

## వర్గీకరణ పై సుప్రీం తీర్పును పునః సమీక్షించాలి

చెరువు,ఆగస్టు 21( ఎర్రగొండపాలెం నిజం చెపుతాం పెట్టినది)



ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఎలిసెల. ఏడుకొండలు డిమాండ్ చేసారు. వర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా పుల్లలచెరువు బస్టాండ్ సెంటర్లో ఆ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని కోరారు. ఈ తీర్పు వల్ల ఎస్సీ సామాజిక వర్గంలో ఒక సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని ఎస్సీలను ఏ,బి,సి, డి వర్గాలుగా విభజన చేయడాన్ని గతంలోనే సుప్రీంకోర్టు కొట్టి వేసిందని అన్నారు. ఇది రాజ్యాంగ బద్ధమైన ప్రక్రియ కాదని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేసారు.అన్నదమ్ముల్లా జీవించే మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టే కుట్రలో ఇదంతా భాగమన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా దళిత సోదరులంతా కలిసి ఐకమత్యంగా శాంతియుతంగా పోరాడాలని కోరారు. జనాభా ప్రాతిపధికన ఉన్న 15 శాతం రిజర్వేషన్లను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నిరసనలో నాయకులు గుంటి శ్రీను, వెంకటేశ్వర్లు, నాసరయ్య, అంజిబాబు, చిన్న ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు స్వీకరించిన సురాన అంకిత మహావీర్

జిల్లా లో లా అండ్ ఆర్డర్, మహిళా రక్షణ, డ్రగ్స్ నియంత్రణకు అధిక ప్రాధాన్యత

పార్వతీపురం ఆగష్టు 21, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా నూతన అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా సురాన అంకిత మహావీర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు మంచి సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్, మహిళా రక్షణ, డ్రగ్స్ నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి ఎవరు వచ్చినా తక్షణమే చర్యలు తీసుకుని పరిష్కరించాలని, ఫిర్యాదు దారులు, పోలీస్ స్టేషన్ ల వద్ద ఎక్కువ సమయం ఉండేలా చేయకూడదని ఆమె ప్రధాన అంశమని అన్నారు. ఒడిషా రాష్ట్రం నుండి డ్రగ్స్ రవాణా జరగకుండా కఠినంగా వ్యవహరిస్తానని ఆమె తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మనూర్ మండల వ్యవసాయ అధికారిగా కే మహేష్ చ్చవాన్



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 21 (నిజం చెపుతాం )2024 సంవత్సరము వ్యవసాయ శాఖ సాధారణ బదిలీలోభాగంగా మనూర్ మండలానికి వ్యవసాయశాఖ అదికారిగా కే మహేష్ ను నియమించింది మరియు ఇక్కడ ఇప్పటి వరకు విధులు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి బదిలీ పై వట్పల్లి మండలానికి వెళ్లడం జరిగింది. మరియు మండలం లోని ఫుల్ కుర్తీ క్లస్టర్ కు సి ఎచ్ ప్రవీన్ కుమార్. తొర్నల్ క్లస్టర్ నకు ఏ వెంకటేశం. తుమ్నూర్ క్లస్టర్ నకు ఎం సంధ్యా రాణి. ధన్వార్ క్లస్టర్ నకు జి ప్రశాంత్ లు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు గా రావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహేష్ తెలిపారు

## ప్రజా సంక్షేమానికై రాఘవేంద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక పూజలు



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 21 (నిజం న్యూస్): శ్రావణమాసం పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని రైతుల రుణమాఫీకి శ్రీకరం చుట్టి దశలవారీగా రుణమాఫీ చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళ ఆడపడుచులకు ఉచిత బస్సు సౌకర్యం , ఫ్రీ విద్యుత్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో వేలకోట్ల రూపాయలు అప్పులు మిగిలిందని వాటిని సరి చేసుకుంటూ ప్రజల అవసరాలను తీర్చడానికి కృషి చేస్తుందన్నారు. ఏదేమైనా ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు స్వీకరించి అర్చకులతో తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి , ఎలక్ట్రానిక్ మీడియా టీవీ9 శ్రీనివాసులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల బాబు చంద్రశేఖర్ రెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను , ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి , బాదం వెంకటేశ్వర్లు , జ్యోతిష్యులు ప్రవీణ , హనుమాన్ టెంపుల్ పూజారి రామారావు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి గురైన వారిని పరామర్శించిన కమిషనర్ సూర్య కుమార్ కౌన్సిలర్ భరత్ భూషణ్



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 21 (నిజం న్యూస్): కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 11 వ వార్డులో డెంగ్యూ వ్యాధి బారిన పడిన వారి కుటుంబాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్ , కౌన్సిలర్ భరత్ భూషణ్ లు డెంగ్యూ వ్యాధికి గురైన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ సూర్య కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల ఇంటి పరిసరాలతో పాటు మన చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని..నీటి నిల్వలు ఉంచుకోరాదని.. గడ్డి పిచ్చిముక్కలు వంటివి వాటిని తొలగించాలని అన్నారు. పూల తొట్లలో, పాత టైర్లలో నీటిని నిల్వ ఉంచరాదని ఎప్పటికప్పుడు వేడి నీరు ఆహార పదార్థాలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన వారికి పూర్తి పరిహారం చెల్లించండి



**- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి నీ కోరిన యజమానులు,**

**- వెంటనే చెల్లించాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సూచించిన నరేందర్‌రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21,( నిజం న్యూస్)ఉప్పల్ ప్రధాన రహదారి విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన వారికి పూర్తి స్థాయి పరిహారం చెల్లించాలని పలువురు యజమానులు కోరారు. గత ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రధాన రహదారి అభివృద్ధి, విస్తరణలో భూములు, ఆస్తులు కోల్పోయిన యజమానులు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఇంఛార్జి వేం నరేందర్‌రెడ్డిని కలిసి పరిహారం గురించి వివరించారు. రోడ్డు విస్తరణ, అభివృద్ధికి స్వచ్ఛందంగా భూములను ఇచ్చినట్టుగా తెలిపారు. ఆ సమయంలో జీహెచ్ఎంసీ పరిహారం గజానికి కేవలం రూ. 50 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. ఆ తర్వాత మిగతా యజమానులకు ఇదే జీహెచ్ఎంసీ గజానికి రూ. 65వేల చొప్పున ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకే రకమైన ఆస్తులకు రెండు రకాల పరిహారం చెల్లించడంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. తమకు కూడా గజానికి రూ. 65వేల చొప్పున పరిహారం చెల్లించేలా జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ఆదేశించాలని కోరారు. వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలి కి వేం నరేందర్‌రెడ్డి ఫోన్ చేసి వెంటనే పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భూ యజమానులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ ,పూజల ప్రభాకర్ తిక్క ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్స్ పై ఎందుకీ వివక్షా? అతిథులకు ఉద్యోగ భద్రత కల్పించంలి

**- సదానందం గౌడు డిమాండ్.**
**- 20 రోజులైనా కంటిన్యూయేషన్ లేదు ?**
**- "ఓ స్త్రీ రేపురా" అన్నట్లు గెస్టు రినివల్ వ్యవహారం.**
**- అతిథులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.**
**- 3 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.**
**- ఇంటర్ బోర్డు కమీషనర్ పట్టించుకోదు.**
**- 10 రోజులుగా క్లాసులు లేవు నష్టపోతున్న ఇంటర్ విద్యార్థులు.**



కల్వకుర్తి ఆగస్ట్ 21 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథ్యాపకులను కంటిన్యూయేషన్ కొనసాగించి ఉద్యోగ భద్రత కల్పించాలని సామాజిక విద్యావేత్త గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు డిమాండ్ చేశారు . పాఠాలు బోధించాల్సిన లెక్చరర్స్ చెప్పులు అరిగేలా ఇంటర్ బోర్డు ఆఫీసుల చుట్టు తిరుగుతూ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇంటర్ బోర్డు కమీషనర్, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేసి 20 రోజులు అవుతున్న అతిథుల కంటిన్యూయేషన్ పై ఇవాల రేపు అంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు యొక్క ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము 42,000 జీతం అందించి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది . కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాము , చక్కటి రిజల్ట్ ని తెప్పించాము ,విద్యార్థులు తల్లిదండ్రుల, అధికారం నుండి ప్రశంసలు పొందుతున్నాము. జీతాలు సక్రమంగా సమయానికి రాకపోయినా నిజాయితీగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నాము. అలాంటి గెస్టు లెక్చరర్స్ ని కంటిన్యూయేషన్ ఇచ్చి సుపర్ న్యూ మరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత సదానందం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 ఆధ్వర్యంలో మాఈరోజు భారత్ బంద్ లో భాగంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాలలు మాల మహానాడు కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో జహీరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయుకులు అన్నారు దేశంలోని అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి బహుజన సమాజ్ పార్టీ మాయావతి గారు లోక్ జనశక్తి పార్టీ కేంద్రమంత్రి చిరాగ్ పాస్వాన్ గారు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గారు చంద్రశేఖర్ ఆజాద్ గారు మాల మహానాడు అలాగే ఉత్తర భారత దేశంలోని మాదిగలంతా ఎస్సీ వర్గీకరనను వ్యతిరేకిస్తున్నారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాలరాజు గారు పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంజాబ్ హైకోర్టు ఐదుగురు జడ్జిల్లా సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ఆర్టికల్స్ ప్రకారమైతే వర్గీకరణ చల్లదని చెప్పాయో అవే ఆర్టికల్స్ ప్రకారం ఇప్పుడు వర్గీకరణ చేయొచ్చని చెప్పడం విడ్డూరం అన్నారు రాజ్యాంగ సవరణ జరగకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు సుప్రీంకోర్టు తీర్పు క్రిమిలేయర్ను అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు వెంటనే ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఆకాష్ సమతా సైనికులు నాయకులు కర్ణ రవికుమార్ కెపిఎస్ నాయకులు మహేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారులు మాల మహానాడు కార్యకర్తలు నాయకులు ఆధ్వర్యంలో జహీరాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని ఆర్టికల్ 341కు వ్యతిరేకమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయుకులు అన్నారు దేశంలోని అన్ని ఎస్సీ ఎస్టీ సంఘాలు రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని రిజర్వేషన్ బచావో సంఘర్షణ సమితి బహుజన సమాజ్ పార్టీ మాయావతి గారు లోక్ జనశక్తి పార్టీ కేంద్రమంత్రి చిరాగ్ పాస్వాన్ గారు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గారు చంద్రశేఖర్ ఆజాద్ గారు మాల మహానాడు అలాగే ఉత్తర భారత దేశంలోని మాదిగలంతా ఎస్సీ వర్గీకరనను వ్యతిరేకిస్తున్నారని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాలరాజు గారు పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంజాబ్ హైకోర్టు ఐదుగురు జడ్జిల్లా సుప్రీంకోర్టు ధర్మాసనం ఏ ఆర్టికల్స్ ప్రకారమైతే వర్గీకరణ చల్లదని చెప్పాయో అవే ఆర్టికల్స్ ప్రకారం ఇప్పుడు వర్గీకరణ చేయొచ్చని చెప్పడం విడ్డూరం అన్నారు రాజ్యాంగ సవరణ జరగకుండా ఆర్టికల్స్ మార్చకుండా వర్గీకరణ చేయాలని చెప్పడం కరెక్ట్ కాదన్నారు సుప్రీంకోర్టు తీర్పు క్రిమిలేయర్ను అమలు చేయాలని చెబితే దాన్ని అమలు చేయమని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయకపోవడం తన ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు వెంటనే ఎస్సీ వర్గీకరణను క్రిమిలేయర్ ను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఆకాష్ సమతా సైనికులు నాయకులు కర్ణ రవికుమార్ కెపిఎస్ నాయకులు మహేష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## పేట లో వాహనాల అకస్మితనిఖీ...




నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో మంగళవారం రాత్రి సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అకస్మి కంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ లు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వారు సూచించారు. నెంబర్ ప్లేట్ లేని, సరియైన పత్రాలు 10 ద్విచక్ర వాహనాలను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఇకనుండి నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు కనిపిస్తే సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హెల్మెట్ లేకున్నా, వాహన పత్రాలు లేకున్నా వాహనాలను సీజ్ చేసి ఆర్టీవో కు రాయడం జరుగుతుందని తెలిపారు. అలాగే కార్లకు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

## ప్రజా అభివృద్ధికి కృషిచేసే అందరి అభిమాన నాయకుడు మిషేక్



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 21 (నిజం న్యూస్): ప్రజా సంక్షేమ అభివృద్ధిలో భాగంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటూ ప్రజా సమస్యల సాధనకు నిరంతరం కృషి చేస్తున్న కొత్తకోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జేయం మిషేక్ జన్మదినం సందర్భంగా అంగన్వాడి అధ్యాపకురాలు ఎస్.ఆర్ ప్రేమలత ఆయనకు పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సమాజ సేవలో పాల్గొంటూ.. అభం శుభం తేలిక సమస్యలతో తల్లడిల్లి పోయేవారికి ఏ సమస్య వచ్చిన నేనున్నానంటూ అండగా నిలిచి అందరిలో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు మిషేక్ అని అన్నారు. గతంలో మేజర్ గ్రామపంచాయతీలో వార్డు మెంబర్ గా పనిచేసి వార్డు అభివృద్ధికి కృషిచేసి అందరి ప్రేమానురాగాలు మన్ననలు గుర్తింపు పొందిన నాయకునిగా పేర్కొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఏఈవో రేణుక



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెప్పుతాం ఆగస్టు 21 కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని ముగ్ధంపూర్ క్లస్టర్ ఏ ఈ వో గా రేణుక బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏ ఈ వో గా పనిచేసిన గ్రీష్మ బదిలీ కావడంతో నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి నుంచి రేణుక బదిలీపై వచ్చారు. గ్రామానికి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మమ్మద్ నగర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆకాష్ శ్రీశైలం, హనుమాన్లు, సాయిలు, లోక్య నాయక్, ఇస్మాయిల్ ఆమెన్ సన్మానించారు. ఆమె మాట్లాడుతూ..... రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 21,( నిజం న్యూస్ )భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఉత్సవాల ఏర్పాట్లు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యచరణ చేయవలసిన కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చడం జరిగింది. ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కోకన్వీనర్ గోనె శ్రీకాంత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు నాయిని బుచ్చిరెడ్డి పాల్గొన్ని ఉత్సవ సమితి సభ్యులకు సూచనలు సలహాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసే విధంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చూస్తుందిని మండప నిర్వాహకులకు అండగా ఉంటుందని వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈ ఉత్సవాల ద్వారా హిందువుల సంఘటిత శక్తిని భక్తుని చాటిలని గడపలోలే కులం గడప దాటితే హిందువులం అందరం కలిసికట్టుగా సామాజిక సమరసత దిశగా అడుగులు వేయాలని ప్రపంచంలోనే అతి పెద్ద ఉత్సవాలు మన భాగ్యనగర్ గణేష్ ఉత్సవాలు అని ఈ గణేష్ ఉత్సవాల్లో వేల మందికి ఉపాధి లభిస్తుందని లక్షల మందికి కడుపు నిపుంతుందిని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు మాట్లాడుతూ మండప నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన మా దృష్టికి తీసుకురావాలని తప్పకుండా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకునే విధంగా చూస్తమని సెప్టెంబర్ 7న వినాయక చవితి సెప్టెంబర్ 17న అనంత చతుర్దశి రోజున సామూహిక గణేశ నిమజ్జనం చేయాలని గణనాథులను వినాయకసాగర్ లో నిమజ్జనం కోసం తరలిరావలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎప్పటిలాగే అంగరంగ వైభవంగా నిర్వహించుకుందాం అని ప్రభుత్వం అన్ని విభాగాల అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ సభ్యులు ఇంద్రరాల రమేష్ , అసెంబ్లీ కో కన్వీనర్లు చల్లా ప్రభాకర్, మారన్నేని ఫణీంధర్ సీనియర్ ఉత్సవ సమితి సభ్యులు గోపు సదానంద్, బలవంత చారి, కమల్ పత్త్, రమేష్ యాదవ్, మల్కా ప్రకాష్ , ఆర్.వి శేఖర్, సుమన్ శర్మ, భరత్ రెడ్డి, సతీష్ శర్మ , డప్పు దత్తసాయి, గొరిగె వెంకటేష్, నామా శ్రవణ్, సందీప్ యాదవ్, తీగ విఠల్, శ్రీధర్ గుప్తా, పలుగుల యాదగిరి, అడెపు అంజయ్య, రామరాజు యాదవ్, ఆరగంటి రాజేష్, అజయ్ గుప్తా, నవీన్, శ్రవణ్ గౌడ్, సతీష్ రాయల, కొట్టం ఉపేందర్ రెడ్డి, రాచకొండ శివకుమార్, పెరుమాళ్ శివ కుమార్, రాంబాబు, దేవసాని కిషోర్, గుండె పుణేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పదవి మరింత భాధ్యత ను పెంచింది

**- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి.**

**- జిల్లా కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (నిజం న్యూస్)నారాయణపేటనియోజకవర్గ ప్రజలు తనకు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి ఎంతో భాధ్యతను పెంచిందని దానిని మరింత భాధ్యతగా భావించి వారికి మేలు చేసే మంచి పనులు చేస్తూ వారికి మరింతగా సేవ చేస్తానని స్థానిక ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి జన్మదినాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో పార్టీ నాయకులు, అభిమానుల,మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా తనపై చూపిస్తున్న వెల కట్టలేని ఇంతటి మీ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే హోదాలో మొదటిసారిగా జరుపుకునే ఈ జన్మదినం తనకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. ఇదే ఆగస్టునెలలో తనతో పాటు తన తండ్రి,తాత గారి పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేదాన్నరు. ఈ సందర్భంగా తన తండ్రి,తాతానుతలుచుకోని ఎమ్మెల్యేకన్నీటిపర్యంతమయ్యారు. నాపై మీరు చూపుతున్న ప్రేమభిమానాలు ఆశీస్సులు, దీవెనలు ఇలాగే ఎల్లవేళలా ఉండాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను,వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించుకుంటూ వెళ్తానన్నారు. మాజీ డిసీసీ అధ్యక్షుడు కుంభం. శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గెలిచినా తర్వాత వారి తండ్రి, తాత ల ఆశయన్ని నెరవేర్చుతూ నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం సాధించి ప్రజలగుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించారన్నారు. వచ్చే కొన్ని రోజుల్లో ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి,ఈ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేయబోతున్నారన్నారు .అనంతరం అభిమానులు,పార్టీ నాయకులు,కార్యకర్తల మధ్యనా కేక్ కట్ చేశారు. పర్ణిక రెడ్డి జన్మదినం సందర్భంగా సందర్భంగా పట్టణంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన, ఆక్యుప్రెసర్ వైద్య శిబిరం, మరియు రక్త దాన శిబిరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా పాత బస్టాండ్ దగ్గర ఉన్న చిల్డ్రన్స్ హాస్పిటల్ దగ్గర విల్స్ ఆన్ మిల్స్ కార్యక్రమం ద్వారా రోగులకు అన్నదానం నిర్వహించారు. అక్కడే శ్రీ సాయి హాస్పిటల్ లో డా. గందే కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత డయాబెటిక్ పరీక్షల క్యాంపును ప్రారంభించారు. వాటితో పాటు వైదిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి. వేణుగోపాల్, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సదా శివారెడ్డి,కోట్ల. రవీందర్ రెడ్డి,ఎండి. గౌస్, బోయ శరణప్ప, మనోహర్ గౌడ్, సరాఫ్ నాగరాజు, మరియు వివిధ మండలాల అధ్యక్షులు నరహరి, బాల్ రెడ్డి, వీరన్న,రవీందర్, కౌన్సిలర్లు మహేష్, రాజేశ్వరి,నారాయణమ్మ, జొన్నల అనిత సుభాష్, వరలక్ష్మి కార్తీక్, అమీరుద్దీన్ సరిత సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, లతో పాటు నియోజకవర్గం లోని అన్ని మండలాల సింగిల్ విండో చైర్మన్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మహారాజ్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట



స్టేట్ బ్యూరో, ఆగస్టు 21,( నిజం న్యూస్) సంత్ శ్రీ రమేష్ గిరిజీ మహారాజ్ భోళగిరిజి ఆశ్రమం జూనాఅకాడ చేతుల మీదుగా సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగింది. హనుమకొండ జిల్లా 56 డివిజన్ 11 కాలనీలా గోర్ బంజారాలు ఐక్యంగా కలిసి శ్రీ సాయి నగర్ కాలనీలో సేవాలాల్ మహారాజ్ ప్రాంగణంలో జరుగుతున్నటువంటి తీజ్ ఉత్సవంలో భాగంగా 8వ రోజున సేవాలాల్ మహారాజ్ విగ్రహ శంకుస్థాపన, విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 కాలనీలా బంజారా ఆడపడుచులు ఉద్యోగస్తులు మేధావులు విద్యార్థులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతి గౌరవ పెద్దలు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేష్ లాల్, 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, ప్రొఫెసర్ హనుమంతు, లంబాడ లైవ్ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ , సేవాలాల్ బంజారా సంక్షేమ సంఘం కమిటీ చైర్మన్ పోరిక అనుసూర్య, కమిటీ సభ్యులు హేమానాయక్, దేవ్ సింగ్ , మాలోత్ బోజ్యా నాయక్, కాకతీయ యూనివర్సిటీ స్టూడెంట్ లీడర్ రాజునాయక్, గుగులోత్ బద్రు నాయక్, కిషన్ నాయక్, దేవేందర్, డి ఎస్ హేమ్లనాయక్, మోహన్ నాయక్, నవీన్ సాగర్, వినోద బాయి ,సోనీ బాయి, రజిత జాదవ్, నాయక డికెర్స్, యజమాని బోడ నరసింహ నాయక్ ,సరస్వతి టైల్స్ అండ్ మార్బుల్స్ భూక్య భద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అధికారులను ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కొరకు ఏర్పాటు చేసిన బృందాలతో కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సి.హెచ్. మహేందర్ జి లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తులు కు డాక్యుమెంట్లు, ప్లాట్ ఇమేజెస్, మాస్టర్ ప్లాన్ జత చేసి ఉండాలన్నారు. ఆ స్థలం ప్రభుత్వాన్నిదా, సికం భూమి, ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్నదా అని పరిశీలించాలని సూచించారు. బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లేటప్పుడు గ్రామాల వారీగా, సర్వే నెంబర్ల ప్రకారం వెళ్తే పని సులభం అవుతుందని తెలిపారు. బృందంలోని సభ్యులందరూ లాగిన్ అయ్యే విధంగా చూడాలన్నారు. మీకు కేటాయించిన మండలానికి సంబంధించిన అప్లికేషన్ లు మాత్రమే పరిశీలించాలి అని అన్నారు. బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు వెళ్లే ముందు షెడ్యూల్ తయారు చేసుకోవాలని ఆ షెడ్యూల్ ప్రకారం ఆ దరఖాస్తుదారిది ఏ గ్రామం, ఎప్పుడు వెళ్ళేది తెలుసుకొనిదరఖాస్తుదారులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని అన్నారు. అలా చేయడంవల్ల ఎవరైనా డాక్యుమెంట్లు జత చేయనట్లయితే వారిని అడిగి జత చేయవచ్చున్నారు. తేది. 26.8.2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ ఆర్ ఎస్ ఆన్లైన్లో దరకాస్తూ చేసుకొన్న డాకుమెంట్స్ దరఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ జరుగుతున్నదని అన్నారు. 4980 ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి, క్షేత్ర స్థాయిలో పరిశీలనకు 19 బృందాలను బృందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చాలా జాగ్రత్తగా చేయాలని, ఎలాంటి పొరపాటు లేకుండా దరఖాస్తులు అప్లోడ్ చేయాలని సూచించారు. పట్టా ఉన్నవారు మాస్టర్ ప్లాన్ లో ఉన్న వారి దరఖాస్తులను సులభంగా నమోదు చేయవచ్చని, ప్రతి టిం ప్రతి రోజూ 35 దరఖాస్తులు సంపూర్ణంగా ఉన్న దరఖాస్తులను అప్లోడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, డి పి ఓ ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా ఇర్రిగేషన్ అధికారి అప్పలనాయుడు, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఇర్రిగేషన్ ఏ ఈ లు, ఆర్ ఐ లు, పంచాయితి సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు .

# నవజాత శిశువుల అత్యవసర సేవలకు నియోనేటల్ అంబులెన్స్

**- స్థానిక ఆసుపత్రుల నుండి మెరుగైన సేవలకై జిల్లా ,ఆ పై ఆసుపత్రులకు ప్రథమ చికిత్సలతో తరలింపు,**

**- ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివ కుమార్.**




ఏటూరునాగారం(ములుగు) ఆగస్ట్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:నియోనేటల్ అంబులెన్సు సర్వీసు భూపాలపల్లి జిల్లాలో గత సంవత్సరం ఆగస్టు నెలలో జిల్లా ఆసుపత్రి మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు/ప్రైమరీ హెల్త్ సెంటర్లు నుండి హాస్పిటల్ నందు సేవలను ప్రారంభించడం జరిగింది, ఈ అంబులెన్సు నందు వరంగల్ జిల్లా మరియు ఇతర పక్క జిల్లా లొ పుట్టిన పిల్లలకు ఏదైనా ఏమర్జెన్సీ (శ్వాస, బరువు తక్కువ, నెలల నిండా కుండా పుట్టిన పిల్లలను ఎంజైమ్, నిల్లోఫార్ హాస్పిటల్స్ రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ అంబులెన్సు లొ ఆధునికమైన వెంటిలేటర్, ఎయిడ్, సిరంజి పుంపు, ఇన్ ఫుషన్ పంపు సెక్షన్ ఆ ప్పారేటర్, ఆక్సిజన్, మానిటర్, పిల్లలకు ఎంతో అవసరమైన వామర్ సహాయంతో పిల్లలను పెద్ద హాస్పిటల్ కు అందులో పని చేస్తున్న నైపుణ్యం కలిగిన ఏమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తగిన విదంగా తన హెడ్ ఆఫీసులో వున్నా ఈ ఆర్ సి పి డాక్టర్ సహాయంతో తీసుకెళ్లడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఇందులో 684 ఏమర్జెన్సీ కేసులను ఎంజైమ్, మరియు 50 కేసులకు పైగా నిల్లోఫార్ హైదరాబాద్ కి షిఫ్ట్ చేయడం జరిగింది. వీరి సేవలకు ఉమ్మడి వరంగల్ జిల్లా 108, 102,1962, నియోనేటల్ అంబులెన్స్ కార్యనిర్వహణాధికారి పాటి శివకుమార్ ,ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ గ్రామ స్థాయి నుండి మండల స్థాయి గర్భిణీ స్త్రీలు,అప్పుడే పుట్టిన నవజాత శిశువుల అత్యవసర ఉచితసేవలకైవినియోగించుకోవాలని తెలియజేశారు.

# కీటక జనిత వ్యాధులపై సమీక్ష

**- జిల్లా వైద్యాశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 21,(నిజం న్యూస్). జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళీధర్, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కి, హెల్త్ సూపర్వైజర్లకు, కీటక జనిత వ్యాధులపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షాకాలంలో ముఖ్యంగా చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, వ్యాధులు రాకుండా, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే చేయాలని, పరిసరాల పరిశుభ్రంగాఉంచుకోవాలని,మలేరియా లార్వాలను డిస్కవర్ చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, హాస్టల్స్ విజిట్ చేయాలని, జ్వరం వస్తే, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని సంప్రదించాలని, మందులు సరిపడా ఉంచుకోవాలని, కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రవణ్కుమార్,కె.వి.రాజు,గీతా,హెల్త్ ఎడ్యుకేటర్, డిపిఓ రుక్మద్దీన్, వైద్యాధికారులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న రామగుండం పోలీసులు

రామగుండం ఆగస్టు 21, నిజం న్యూస్. పని చేయని సుమారు 4000 మొబైల్ ఫోన్లు, మూడు బైకులను స్వాధీనం. సైబర్ నేరాల్లో వినియోగించేందుకు పని చేయని పాత మొబైల్ ఫోన్లను అక్రమంగా కొనుగోలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సైబర్ సెక్యూరిటీ బ్యూరో రామగుండం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అని రామగుండం పోలీస్ కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఒక ప్రకటన లో తెలిపారు. తేది: 21.08.2024 న గోదావరిఖని మేడిపల్లి ఎన్ టి పి సిఏరియాలో బీహార్ కు చెందిన కొందరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తు సైబర్ నేరాల కోసం పాత మొబైల్ ఫోన్లను తక్కువ ధరకు ప్రజల నుంచి కొనుగోలు చేసి ప్లాస్టిక్ వస్తువులు లేదా డబ్బును ఇచ్చి కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని రామగుండం సీసీపీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బందికి సమాచారం అందగా.. సీసీపీఎస్ ఎస్ హెచ్ వో కృష్ణ మూర్తి ,సిబ్బంది తో సంఘటనా స్థలానికి చేరుకుని అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారు తమ పేర్లు 1.మహ్మద్ షమీమ్ 2.అబ్దుల్ సలాం 3.మహ్మద్ ఇష్తికార్ గా తెలిపారు. వీరంతా బీహార్ లోని హతియా దియారా నివాసితులు. వారి వద్ద నుంచి సుమారు 4 వేల పాత మొబైల్ ఫోన్లు ఉన్న మూడు గోనె సంచులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. రామగుండం,దాని చుట్టుపక్కల జిల్లాలోని ప్రాంతం నుండి నెల రోజులలో బిహార్ కు తరలించాలనే ఉద్దేశంతో నిందితులు ప్రజల నుంచి తక్కువ ధరకు పాత మొబైల్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారని,అట్టి మొబైల్స్ ను తమ గ్రామంలో నివసిస్తున్న తమ సహచరుడికి అప్పగిస్తారని విచారణలో వెల్లడైనది .అసోసియేట్ ద్వారా.. జార?ండ్ రాష్ట్రంలోని జమ్తారా,దియోఘర్ తదితర ప్రాంతాలకు చెందిన సైబర్ మోసగాళ్లకు ఈ మొబైల్ ఫోన్లు సరఫరా అవుతాయి. సైబర్ మోసగాళ్లకు విక్రయించే ముందు వారి సహచరుడు అక్తర్ ఇట్టి మొబైల్ ఫోన్ల యొక్క సాఫ్ట్వేర్, మదర్ బోర్డు,మరియు ఇతర భాగాలను రిపేర్ చేసి సైబర్ నేరగాళ్లకు ఇచ్చేవాడు. ఈ సైబర్ మోసగాళ్లు రిపేర్ చేసిన ఫోన్లను ఉపయోగించి సైబర్ మోసాలకు పాల్పడి మోసపూరితంగా సంపాదించిన డబ్బును అక్తర్ మరియు వారు పంచుకుంటారు. రామగుండం టీజీసీఎస్బీలోని సీసీపీఎస్లో.. సీ.ఆర్.నం. 30/2024, ఎస్ ఈ సి. 318(4), 319(2), 61(2) బీ ఎన్ ఎస్, ఎస్ ఈ సి. 106 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్, ఎస్ ఈ సీ. 66 (డీ) ఐ టీ, ఏసీటీ-2008 ల కింద కేసు నమోదు చేశారు. ప్రజలు తమ పాత మొబైల్ ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మవద్దని, ఇవ్వొద్దని ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి సూచించారు. పాత ఫోన్లను గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయిస్తే వాటిని సైబర్ మోసాలకు ఉపయోగించే అవకాశం ఉందని, డివైజ్ ఐడెంటిటీ కారణంగా అమ్మకందారులు కూడా నేరాలకు పాల్పడే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. అందువల్ల ప్రజలు తమ పాత ఫోన్లను విక్రయించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ అమ్మినచో అమ్మకందారులు కూడా నేరస్తులుగా పరిగణించబడుతారు. నిందితుల వివరాలు: ఏ.1. మహమ్మద్ షమీమ్, తండ్రి పేరు, జలాలుద్దీన్. వయస్సు: 30 సంవత్సరాలు, ముస్లిం. చిన్న వ్యాపారం, ఛతియా గ్రామ నివాసి. భోగకారియాత్ పోస్ట్, పూర్ణియా (ఎం), భోగభట్గామా జిల్లా, బీహార్ రాష్ట్రం. ఏ.2. అబ్దుల్ సలాం. తండ్రి పేరు. మంజుర్ అల్లం, వయస్సు: 28 సంవత్సరాలు, ముస్లిం, హతియాడియారా గ్రామ నివాసి, రౌతారా పోస్ట్, కోరా (ఎం), బీహార్ రాష్ట్రం,కతిహార్ జిల్లా. ఏ.3. మొహమ్మద్ ఇష్తికార్, తండ్రి పేరు,వజీద్. వయస్సు: 32 సంవత్సరాలు, ముస్లిం, హతియాదియారా గ్రామ నివాసి, రౌతారా పోస్ట్, కోరా (ఎం), బీహార్ రాష్ట్రం, కతిహార్ జిల్లా ఏ.4. అఖ్తర్ అలీ, తండ్రి పేరు,షాజహాన్, వయస్సు 37 సంవత్సరాలు, ముస్లిం, సెకండ్ హ్యాండ్ ఫోన్ల కొనుగోలు దుకాణం, హత్యదియారా గ్రామ నివాసి, పోలీస్ స్టేషన్. రౌతారా, ఖతిహార్ జిల్లా.

# 55వేల విలువ కలిగిన సిసి కెమెరాలు బహూకరించిన. ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ..




ఏటూరు నాగారం ఆగస్ట్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరు నాగారం కి 55వేల విలువ కలిగిన సిసి కెమెరాలు, ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ వారు ఎర్రబెల్లి మనోజ్,వంగరి సుధాకర్, ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ కి అందజేశారు. అసాంఘిక కార్యకలాపాలను నిరోధించాలని. కోరారు. సి సి కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని. దొంగతనాలు నిర్మూలించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో నేరాలను నియంత్రించడం కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. పూర్తిగా సామాజిక పర్యవేక్షణ మరియు నియంత్రణ పద్ధతులలో గణనీయమైన పెరుగుదల మరియు ప్రపంచవ్యాప్తంగా నేర నిరోధక చర్యలు తీసుకోవడం కోసం ఎంత గానో ఉపయోగ పడుతుంది అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏటూరు నాగారం సోషల్ సర్వీస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే






రామగుండం ఆగస్టు 21, నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గం కార్మికుల లాభాల వాటా విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ,రేవంత్ రెడ్డి తో మాట్లాడి వచ్చే నెలలో వచ్చేలా చేస్తాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. లింగాపూర్, మేడిపల్లి ఓసిపి ఫోర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి. వారి యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారం చూస్తాం అని అన్నారు. లింగాపూర్ గ్రామస్తులు డంపింగ్ యార్డ్ అతి సమీపంలో ఉండడం వలన వర్షానికి డంపింగ్ యార్డ్ నుండి వచ్చిన వరద నీళ్లు ఇంట్లోకి చేరే దుర్వాసన వెదజల్లుతూ గోడలు తడిసి ఇల్లు గోడలు కూలిపోవచ్చు, ప్రాణహని కూడా జరిగే సందర్భం ఉంది కాబట్టి పూర్తిస్థాయిలో లింగాపూర్ నివాసతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. తేదీ 21-08-2024. బుదవారం సింగరేణి కాలరీస్ కంపెనీ సంస్థ ఆధ్వర్యంలో.. మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్,సింగరేణి సీ. ఎమ్. డీ.బలరాం నాయక్ఐ ఆర్ ఎస్ తో కలిసి పాల్గొని, వారు మాట్లాడుతూ.. పర్యావరణ పరరక్షణలో బాగంగా ప్రతి ఒక్కరూ కచ్చితంగా మొక్కలు నాటాలని స్వయంగా సింగరేణి సీ ,ఎం,డి 80 వేల పైగా మొక్కలు నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ గా అవార్డ్ పొందిన విషయం గుర్తు చేశారు. అలాగే కార్మికుల లాభాల వాట విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వచ్చే నెలలో వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరియు హైడ్రో పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం కృషి చేయాలని కోరగా.. సీ ఏం డీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు కార్మికులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు చేయూతనివ్వడం మనందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**





ఏటూరునాగారం(ములుగు)ఆగస్ట్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:22న పస్రా, 23 న ఏటూరునాగారంల లో నిర్వహించేశిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలిదివ్యాంగులకుచేయూతనివ్వడం మనందరి బాధ్యత అని, 22న పస్రా,23ఏటూరునాగారల లో నిర్వహించేశిబిరాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలనీ, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. బుదవారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆలీంకో హైదరాబాదువారిసహకారంతోఏర్పాటు చేసిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై మాట్లాడుతూ ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట ప్రాంతాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను అందించుట కొరకు అవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను గుర్తించేటకై శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దివ్యాంగులు దూర ప్రాంతాల నుండి రావడం వారికి ఇబ్బంది అవుతుందని వారి సౌకర్యార్థమై రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా జిల్లాలో ప్రత్యేకంగా మూడు క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందని, ములుగు,పస్రా,ఏటూరునాగారం ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టిశిబిరాలనుఉపయోగించుకొని దివ్యాంగులు అందరూ హజరైవారికిఅవసరమైనటువంటి సహాయ ఉపకరణాలను పొందాలని తెలిపారు. దివ్యాంగులకు సహకరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ అధికారులు బాధ్యతగా తీసుకొని దివ్యాంగులకుఅవసరమైనటువంటి పరికరాలను గుర్తించి ఆలెంకో సంస్థ ద్వారా వారికి అందివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం ద్వారా వివిధ రకాలైన దివ్యాంగులకు వారికి అవసరమైనటువంటి పలురకాల సహాయ ఉపకరణాలను గుర్తించడం జరుగుతుందని, ఇట్టి గుర్తించిన సహాయ ఉపకరణాలను అలింకో హైదరాబాద్ వారిసహకారంతోలబ్ధిదారులందరికీ మరొక శిబిరం ద్వారా అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి వివిధ గ్రామాల నుండి దివ్యాంగులను తీసుకొని వచ్చినటువంటి మహిళా అభివృద్ధి శాఖ అధికారులు, సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్లను మరియు డిఆర్డిఏ శాఖ నుండి అధికారులందరినీ కలెక్టర్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన మాట్లాడుతూ ఈ శిబిరానికి ములుగు వెంకటాపూర్ గోవిందరావుపేట మండలాల నుండి దివ్యాంగులను సమీకరించడానికి సహకరించినటువంటి అధికారులకు దివ్యాంగుల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలీంకో సంస్థ ప్రతినిధి ఆశిష్ మాట్లాడుతూ దివ్యాంగులు 40 శాతం దివంగత్వం పైబడినటువంటి వారికి మరియు 80% దివ్యాంగత్వం పైబడినటువంటి వారికి ఇలా ప్రత్యేకంగా గుర్తించి వారి వారి అవసరాలను బట్టి వారికి రకరకాల సహాయ ఉపకరణాలను నిర్ణయించి అందివ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈరోజు శిబిరానికి హాజరు కానటువంటి దివ్యాంగులు గురువారం పస్రా లో, శుక్రవారం ఏటూరు నాగారంలో జరగబోయే క్యాంపులలో ఈ రోజు హాజరు కానీ వారు హాజరై సద్వినియోగం చేసుకోవచ్చని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్ రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ప్రియనేస్తం ఫౌండేషన్ పి.నాగరాజు, ములుగు ఎంపీడీవో, ములుగు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, స్థానిక సిడిపిఓ శిరీష, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ చోక్లతండా వాసి బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్**

**- తెలంగాణ ఉద్యమకారుడు బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్**




డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 21 నిజం న్యూస్ "ఎ ఫోనోలాజికల్ స్టడీ అఫ్ లంబాడి అండ్ ఇంగ్లీష్ ఎ డిస్క్రిప్టివ్ స్టడీ" అనే అంశం పై బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టరేట్ ప్రెస్ నోట్లో ప్రకటించింది, మరిపెడ చోక్లతండాకు చెందిన బానోతు కృష్ణకు పీహెచ్డీలో డాక్టరట్ సాధించడం చాలా గొప్ప విషయం చొక్లతండా వాసులకు మరియు బంజార జాతికి ఇన్సిరేషన్ చాలా గర్వకారణం అని పలువురు పెద్దలు యువకులు వివిధ పార్టీల నాయకులు ప్రొఫెసర్స్ మరియు మరి ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ స్కాలర్స్ విద్యార్థి నాయకులు ప్రెస్ మరియు సోషల్ మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసారు వారందరికీ డా. బానోతు కృష్ణ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసారు. నాకు ఎంతో కష్ట పడి చదివించిన నా తల్లి తండ్రులకు కుటుంబ సభ్యులకు ఎల్లపుడు ఋణపడి ఉంటాను నా ఉన్నత చదువులో నాకు ఎంతో ప్రోత్సహం ఇచ్చి నాకు ఈ డాక్టరేట్ గౌరవం కల్పించడంలో ప్రధాన పాత్ర పోసించిన నా గైడ్ ప్రో. కె. రమేష్ కుమార్ గారికి ప్రో. కె. బాలు నాయక్ గారికి మా లింగుస్టిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రో. సి ఎస్ స్వాతి గారికి బిఓఎస్ ప్రో. సుశీల కుమార్ గారికి ఉస్మానియా యూనివర్సిటీకి మరియు నేషనల్ ఫెలోషిప్ ఇచ్చిన భారత కేంద్ర ప్రభుత్వానికి కృష్ణ కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులుగా ఉన్న బానోతు కృష్ణ (బుల్లెట్ కృష్ణ) తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ విద్యార్థి నేతగా పోలీస్ బుల్లెట్లకు తీవ్రంగా గాయపడి రాష్ట్ర సాధనలో క్రియాశీల పాత్ర పోషించారు విద్యార్థి నాయకుడిగా రాజకీయ నాయకుడిగా ప్రజల కోసం పోరాడుతున్న బుల్లెట్ కృష్ణ పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం




ఏటూరునాగారం(మంగపేట)ఆగస్ట్21 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మంగపేట లో ఉద్యమకారుల ముఖ్య సమావేశం మంగపేటలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉద్యమకారుల సమావేశ్యం ఏర్పాటు చేయనైనది .ఉద్యమకారుల స్థితిగతులపై చర్చించి అదేవిధంగా అతి త్వరలో ఉద్యమకారుల చైతన్య యాత్ర ఉంది కనుక రాజపేట నుండి మన జిల్లా కేంద్రం ములుగు వరకు చైతన్య యాత్ర ఉంది ఆ విషయంపై చర్చించుకుని ఉద్యమకారుల ఐక్యతను చాటే విధంగా ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టినఆరు గ్యారంటీలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని సత్వరమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ స్వరాష్ట్ర సాధనలో జీవితాలనే త్యాగం చేశామని త్యాగాలు ఒకరివి భోగాలు ఇంకొకరివి అన్నట్టుగా ఉంది రాజకీయ నాయకుల తీరు ఇకనైనా ఉద్యమకారులకు న్యాయం జరగాలని కోరుచున్నాము భవిష్యత్ కార్యాచరణ పై చర్చలు కొనసాగాయి ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంగపేట మండల అధ్యక్షులు గాదే శ్రీనివాసచారి ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్ చిన్న పెల్లి వెంకన్న గూడా వాసు దేవమూర్తి గుడిసేవ నాగేశ్వరరావు యాదెండ్ల రాజయ్య యాదవ్ ఈదునూరి రవీందర్ ఎస్కే అఫ్జల్ లోడింగ్ లింగయ్య కొమరగిరి కేశవరావు కొండ గొర్ల రాంబాబు లోడీ కృష్ణ గొల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలని గురుకుల హాస్టల్ ముందు ఎబివిపి ధర్నా



తంగళ్లపల్లి, ఆగస్ట్ 21, (నిజం చెపుతాం) తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గర్ల్స్ గురుకుల హాస్టల్ ముందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి ధర్నా నిర్వహించడం జరిగింది , ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు మాట్లాడుతూ, రాఖీ పండుగ సందర్భంగా హాస్టల్ కు వచ్చిన విద్యార్థినుల అన్న దమ్ములకు రాఖీ కట్ట నివ్వకుండా పర్మిషన్ ఇవ్వలేదని అగ్రహం వ్యక్తం చేసారు. పిల్లల తల్లి దండ్రులు ఎంత బతిమిలాడినా పిల్లలను పంపించ కుండా మెయిన్ గేట్ కు తాళం వేసి ఇబ్బందులకు గురి చేశారని, దీంతో చేసేది ఏమీ లేదని విద్యార్థులు కిటికీల నుంచి తమ అన్న దమ్ములకు రాఖీలు కట్టడం జరిగిందని, కావాలని ప్రిన్సిపల్ గారు హిందూ విద్యార్థుల మనో భావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణలో ఎక్కడా లేని విదంగా ఇక్కడ నిబంధనలు పెట్టడం విద్యార్థులు రాఖీ పండుగను చేసుకోకుండా అడ్డుకున్నారు దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ గారు స్పందించి సస్పెండ్ చేయాలి కోరడం జరిగింది. లేక పోతే జిల్లావ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. అలాగే రాబోయే పండగలకు కూడా ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఇచ్చిన సెలవుల ప్రకారం విద్యార్థినులు ఇంటికి పంపించాలని డిమాండ చేసారు. ఈ కార్యక్రమంలో విభాగ్ లా ఫోరమ్ కన్వీనర్ సమానపెల్లి ప్రశాంత్, రాజు, శ్రీనివాస్, ధనుష్, పవన్, విష్ణు రవీందర్, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఎన్నిక



లోకేశ్వరం, ఆగష్టు 21( నిజం చెపుతాం )లోకేశ్వరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సమితి సమావేశంను బుదవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కన్వీనర్ గా బుదవారం ఆయా గ్రామాలకు చెందిన మాలల సమక్షంలో బామ్ని గ్రామానికి చెందిన మధుకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకంతో నాకు మీడియా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండలం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎం ఆంజనేయులు మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# లోకేశ్వరంలో ప్రశాంతంగా ముగిసిన భారత్ బంద్



లోకేశ్వరం, ఆగష్టు 21(నిజం చెపుతాం )లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారత్ బంద్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం వరకు స్థానిక బంద్ పిలుపు నేపద్యంలో మండల కేంద్రంలో ముందుగానే చేపట్టిన నిరసన కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు. పెద్ద ఎత్తున వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ కులాలను విభజించే వర్గీకరణ భారత రాజ్యాంగానికి వ్యతిరేకమైన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వర్గీకరణ తీర్పు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోడం శంకర్, యం ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు రాజ్యాంగ వ్యతిరేక తీర్పును ఉపసంహరించుకోవాలి

**- తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య.**



మహేశ్వరం, ఆగస్టు 21 నిజం, న్యూస్ ప్రతినిధి:సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక తీర్పును ఉపసంహరించుకోవాలని తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య అన్నారు. బుధవారం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న ట్యాంకుబండ్ పై భారీ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్గీకరణ పేరుతో బిజెపి ప్రభుత్వం ఎస్సీలతో రాజకీయాలకు పాల్పడుతుందని ఆయన ధ్వజమెత్తారు. వర్గీకరణ వద్దు ఐక్యతనే ముద్దు అని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం దళిత జాతి వి చ్ఛిం నానికి అనేక రకాల కుట్రలు పన్నుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అది తీర్పు కాదని అది బిజెపి ఇచ్చిన తీర్పు అని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీల పైన ప్రేమ ఉంటే కులగణ నను నిర్వహించి ఎవరి వాటా ఎంతో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ధర్నా నిర్వహిస్తున్న వందలాది మంది మాల సంఘాల నాయకులను అరెస్టు చేసి అంబర్పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పంజాగుట్ట విగ్రహ కమిటీ అధ్యక్షుడు పుణ్య భాను ప్రకాష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్, మాల సంఘాల గ్రేటర్ హైదరాబాద్ జేఏసీ చైర్మన్ సాతిరి ప్రవీణ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో వడ్డీ వ్యాపారులదే జోరు

**- అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న కమిషన్ ఏజెంట్లు..**



మాడ్గుల ఆగష్టు 21(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలో రైతుల, అమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని భూములు,ఇండ్లు తనకా పెట్టుకుని అధిక వడ్డీలకు బురిడీ కొట్టించి చిన్న, సన్నకారు రైతుల కుటుంబాలతో పాటు కొంతమంది అమాయక ప్రజల కుటుంబాలలో ఆశలు చూపి వారి కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్న దుస్థితి మండలంలోని కొన్ని గ్రామాలలో కనబడుతుంది. మండలంలో కొంతమంది బ్రోకర్లు10శాతం నుండి15 శాతం కమిషన్లకు కక్కుర్తి పడి అమాయక ప్రజలను మోసం చేసి ధనవంతుల వద్ద అప్పులు ఇప్పించి తీరా చూస్తే చెల్లించే వరకు ఆగకుండ వారి ఆస్తులను జప్తు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి.వడ్డీ వ్యాపారుల ఆగడాలను అడ్డుకోవడానికి న్యాయ స్థానాలను ఆశ్రయించడానికి మండలంలోని కొన్ని గ్రామాలలో అప్పులు తీసుకున్న బాధితులు బహిర్గతంగానే చెప్పుకుంటున్నారు. బాధిత కుటుంబాలు దీన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా కంగ్టి మండల బి ఆర్ ఏస్ పార్టీ మాజీ అధ్యక్షులు విశ్వనాథ్ జన్మదినం



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి ఆగస్టు 21(నిజం చెపుతాం ) నారాయణ ఖేడ్ సంస్థ కార్యాలయంలో కేక్ కట్ చేసి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లిగుబ్బపు మచ్చెందర్ ఫౌండేషన్ ఛైర్మెన్ గుబ్బపు మచ్చెందర్ వారితో పాటుగా తెలంగాణ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరక్టర్ అనుముల మారుతి,ఏ ఎమ్ సి మాజీ వైస్ చైర్మన్ బాషిత్,నారాయణఖేడ్ మండల తాజామాజీ జడ్పిటిసి లక్ష్మిబాయి రవీందర్ నాయక్, నాగల్గిద్ద మండల తాజామాజీ వైస్ ఎంపీపీ పండరి యాదవ్,మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్ నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,నమ్లిమెట్ తాజామాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,నారాయణఖేడ్ మండల బి ఆర్ ఏస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రార్ గ్రామ తాజామాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బి ఆర్ ఏస్ పార్టీ అధ్యక్షులు గంగారాం ముదిరాజ్,కృష్ణపూర్ గ్రామ తాజామాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,గీత పారిశ్రామిక సంఘం తాలూకా డైరెక్టర్ శంకర్ గౌడ్,మంగళ్ పేట్ నాయకులు పండరి,జగతి రాజు,సంతిష్ రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధి గుబ్బపు శ్రీనివాస్,గుబ్బపు జ్ఞానేశ్వర్,హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ సాగర్,సంతోష్,అభి పవార్,పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోనీ ప్రజలు పాడి పంటలు సిరిసంపదలతో వెలసిల్లాలి

**- నిర్విన్ మాజీ సర్పంచ్ విశ్వనాథ్**



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 21 (నిజం న్యూస్): మండల పరిధిలోని నిర్వేన్ గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ వేడుకలు మాజీ గ్రామ సర్పంచ్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు బోనాల సమర్పణ, ప్రత్యేక పూజలు, మొక్కుల చెల్లింపులతో ఆలయా పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. గ్రామంలోని అమ్మవారి చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా బోనాల పండుగను స్థానికంగా ఉండే ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విశ్వనాథ్ మాట్లాడుతూ మహిళలు రంగురంగుల చీరలు నగలతో అలంకరించుకుని అమ్మవారిగా పూజించేటువంటి బోనం కుండలకు పసుపు కుంకుమ వేపాకులతో అలంకరించి బెల్లం తో కూడిన అన్నం నైవేద్యాన్ని వద్దుకొని.. చింతపండు బెల్లంతో కూడిన పచ్చి పులుసును అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారని అన్నారు. గ్రామంలోని కుటుంబీకులకు అనారోగ్య సమస్యలు వాటిల కుండా ఆరోగ్యమైన వాతావరణం కోసం అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. పూర్వం అంటు రోగాలను నివారించేందుకు వేపాకులతో కూడిన బోనాలతో అమ్మవారికి నైవేద్యము సమర్పించి ఆ ప్రసాదాన్ని కుటుంబ సభ్యులతో పాటు అతిథులకు పంచిపెట్టేవారని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో ప్రజలు రైతులు ఆరోగ్యంతో సంతోషకరమైన వాతావరణంలో పాడి పంటలు సమృద్ధిగా చేకూరి సిరిసంపదలు వెల్లివిరుస్తాయని భక్తుల నమ్మకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విశ్వనాథ్ , మాజీ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు మహిళలు , యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకలకు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ కు ఆహ్వానం



దేవరకద్ర/కొత్తకోట ఆగస్టు 21(నిజం న్యూస్): శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు తెలంగాణ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హాజరుకావాలని కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వాకులు సాదరంగా ఆహ్వానం పలికారు. ముందుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ను శ్రీకృష్ణ కమిటీ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెంటన్న యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొత్తకోట పట్టణంలో ప్రతి ఏటా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయని అందుకు అందులో మీరు భాగస్వామ్యమై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. అందుకు ఆయన తప్పనిసరిగా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు యాదవ్ , పెంటన్న యాదవ్ , రాములు యాదవ్ , సాయి యాదవ్ , బాలకొండ యాదవ్ , శంకర్ యాదవ్ , లక్ష్మయ్య యాదవ్ , శ్రీకాంత్ యాదవ్ , రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- సీఐ భూపాల్ శ్రీధర్**



చేవెళ్ల, ఆగస్టు 21 (నిజం న్యూస్) : యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కళాశాలలోని విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలు వాడడం వలన శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకొంటాయన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే యువత మత్తు పదార్థాలకు బానిస అవుతారని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహ పెంచుకొని గ్రామాల్లోని ప్రజలకు వాటి పరిస్థితి గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రదీప్ కుమార్, పోలీసు సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక హంగులతో పద్మావతి కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం



చేవెళ్ల, ఆగస్టు 21 (నిజం న్యూస్) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గేట్ సమీపంలో కాంగ్రెస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి అత్యాధునిక హంగులతో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మావతి కన్వెన్షన్ హాల్ ను మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. వివాహాది శుభకార్యాలు, పుట్టిన రోజు వేడుకలు తదితర అన్ని రకాల శుభకార్యాలకు అనుకూలంగా విశాలమైన ప్రత్యేక గదులతో పద్మావతి కన్వెన్షన్ హాల్ నిర్మించారని, సెంట్రల్? ఏసీ కూడా ఏర్పాటు చేయడం, శుభకార్యాలకు చుట్టుపక్కల ప్రజలందరికీ కన్వెన్షన్ హాల్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం కన్వెన్షన్ నిర్వహకులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హరిదాస్ పురా బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ...

గండిపేట్, ఆగస్టు 21 (నిజం చెపుతాం): హరిదాస్ పురా బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎం. జ్ఞానేశ్వర్, భోగి ప్రమోద్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎస్సీ మోర్చా కార్వాన్ ఇన్చార్జి పూర్ణచందర్ రావు తెలిపారు. అధ్యక్షునిగా భోగి మహేష్, ప్రధాన కార్యదర్శిగా దొమ్మేటి శ్రీకాంత్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. భోగి విజయ్ ఆనంద్, భోగి పరమేష్, ఎన్. వినోద్ కుమార్, భోగి దేవరాజ్, భోగి మహేష్, అనిల్, ఎం. రాజేష్, భోగి భూపాల్, భోగి బాలరాజ్, భోగి దాస్ తోపాటు బస్తీ యువకులు పాల్గొన్నారు.

# డోర్ టు డోర్ ఓటర్ న్యూ ఎన్ రోల్ మెంట్...



గండిపేట్, ఆగస్టు 21 (నిజం చెపుతాం): 2025 లో కార్పొరేషన్ ఎన్నికల కోసం డోర్ టు డోర్ ఓటర్ న్యూ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని త్వరలో బిఎల్ఓ ద్వారా చేపడుతున్నట్లు జిహెచ్ఎంసి సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ తెలిపారు బుధవారం మధ్యాహ్నం వివిధ పార్టీల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఓటర్ల న్యూ ఎన్రోల్మెంట్ జరుగుతుందని, అందుకోసం ట్యాప్ తీసుకొని డోర్ టు డోర్ తిరిగి ఎన్రోల్మెంట్ చేస్తారని వారు తెలిపారు. అంతేకాకుండా నూతనంగా ఓటర్ల నమోదు కార్యక్రమం కూడా చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నుంచి జెన్న సుధాకర్ టిఆర్ఎస్ పార్టీ నుంచి సత్యనారాయణ తో పాటు ఎంఐఎం కాంగ్రెస్ పార్టీల నుంచి కూడా నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి టైగర్ ఆలే నరేంద్ర 78 వ జయంతి...



గండిపేట్, ఆగస్టు 21 (నిజం చెపుతాం): మాజీ మంత్రి, బిజెపి నాయకులు టైగర్ ఆలే నరేందర్ జయంతి కార్యక్రమం గుడిమల్కాపూర్ డివిజన్లో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నామ యాదగిరి నేత, ముఖేష్, శివరాజ్ యాదవ్, ముఖేష్ సాగర్, శ్రీకాంత్ సాగర్, కెప్టెన్ యాదగిరి, శివాజీ తదితరులు టైగర్ ఆలే నరేందర్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా.. బంద్ సంపూర్ణం..



చర్ల ఆగస్టు 21 (నిజం న్యూస్ ) ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ని వర్గాల ప్రజలు వ్యాపారులు సంపూర్ణ మద్దతు ఇచ్చారు స్వచ్ఛందంగా ముందుకు షాపులు మూసివేశారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాల పెట్రోల్ బంక్ మూతపడ్డాయి. మాల మహానాడు నాయకులు బంద్ ను మోటార్ సైకిల్ పై ర్యాలీ నిర్వహించారు. మాలల ఐక్యత వర్ధిల్లాలి. విడిపోవద్దు కలిసి ఉంటేనే ముద్దు నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాలమన్న నాయకులు కొంగూరి రమణారావు. రిటైర్డ్ ఉపాధ్యాయులు కొంగూరి. నరసింహారావు కోడి రెక్కల వెంకటేశ్వర్లు నరసింహారావు. తోటమల్ల రమణమూర్తి ఎడెల్లి గణపతి.తోట మల్ల గోపాలరావు మోత్కూరి ప్రభాకర్ కారంపూడి సాల్మన్ రాజ్ తోట మల్ల రవి. రుంజ రాజారావు సిరిగిరి సుధాకర్. కుప్పాల నిరంజన్. మైపా జోగారావు. వివిధ గ్రామాల యువకులు ర్యాలీలో పాల్గొన్నారు

## సుప్రీం కోర్టు తీర్పు కు వ్యతిరేకంగా దేశ వ్యాప్త బంద్

### - మాల సంఘాల జె ఏ సి పిలుపు



భద్రాచలం ఆగస్టు 21 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుప్రీం కోర్టు తీర్పు కు వ్యతిరేకంగా దేశ వ్యాప్త బంద్ కు మాల సంఘాల జె ఏ సి పిలుపు మేరకు భద్రాచలం లో బంద్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క బందు నీ ఆర్ టి సి సెంటర్ లో నిర్వహించి ఆర్ టి సి బస్సులను మరియు ఇతర వాహనాలు కిలోమీటర్ల వరకు స్తంభించి మరియు వ్యాపార దుకాణదారులు హెూటళ్ళు విద్య సంస్థలు మూసివేయడం జరిగింది గత 20 సంవత్సరాల కాలంలో ఇదే భారత అత్యున్నత న్యాయస్థాన ధర్మాసనం ఈ వర్గీకరణను రద్దు చేసింది మళ్ళీ అదే భారత సుప్రీం కోర్టు వర్గీకరణను రాష్ట్రాల వారీగా చేసుకోమనడం విడ్డూరంగా ఉందనికొన్ని రాజకీయ పార్టీలు వారికి అనుగుణం గా తీర్పు వెలువరించే విధంగా రాజకీయ కుట్రలు పన్ని ఐక్యంగా ఉన్న అట్టడుగు వర్గాలు అన్నదమ్ములు లాగ కలిసి ఉన్న దళితుల మధ్య చిచ్చు పెట్టి రిసర్వేషన్ ను పూర్తిగా తీసివేసే కుట్ర జరుగుతా ఉన్నదని రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 లో ఎక్కడ విభజించమని లేదని ఈ యొక్క తీర్పు ను సుప్రీం కోర్టు రద్దు చేసే వరకు మాల మాల ఉపకులాలు కలిసి పోరాడతామని రాబోవు రోజుల్లో అనేక ఉద్యమాలు చేసి ఏవైతే రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలుపుతున్నాయో వాటిని రాబోవు రోజుల్లో ఓడించడానికి కంకణం కట్టుకుని బంగాళాఖాతం లో బొందపెడతామని గతం లో కొన్ని రాజకీయ పార్టీలు వర్గీకరణకు మద్దతు ప్రకటిస్తే మాలలు ఆ పార్టీలను ఓడించడం గుర్తుంచు కోవాలని మాట్లాడటం జరిగింది ఈ యొక్క బంద్ లో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అల్లాడి పాల్ రాజ్ , దాసరి శేఖర్, దేగల వంశీ ,సరేళ్ల వెంకటేష్ , దేగల శివ ,సాదనపల్లి సతీష్, సూరిబాబు, రాజు, వెంకట్, సందీప్, మున్నా ,రాఘవ, శ్రీను, సురేష్, సతీష్, ప్రవీణ్, రామకృష్ణ , జయరాజ్ ,రమాదేవి, తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక



భద్రాచలం ఆగస్టు 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:ఆగస్టు31మరియుసెప్టెంబర్1నరెండురోజులపాటుహైదరాబాదులోనిబాలానగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి 10 మంది ఎంపికైనట్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మాస్టర్స్ విభాగంలో, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,మహంతి వెంకట కృష్ణాజి సుధా జ్యువెలర్స్ అధినేత, కోమండ్ల వేణు, పి.రామకృష్ణ,ఇండ్లశ్రీనివాసరావు,గాలి రామ్మోహన్రావు నేషనల్ గోల్డ్ మెడలిస్ట్.జూనియర్స్.విభాగంలో,నిశాంత్,భాను,మోతుకూరి పవన్,రవి వర్మ.మహిళల విభాగంలో, మామిడి భూమిక ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను అక్టోబర్ నెలలో 14వ తేదీ నుండి 18వతేదీవరకుజరిగేజాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు.ఈఎంపికైనక్రీడాకారులను,పట్టణప్రముఖులుమరియు,పలుక్రీడాసంఘాలు,రాజకీయ నాయకులు,గ్రీన్ భద్రాద్రి టీం సభ్యులు,రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షులు వి మల్లేష్,జిల్లా అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సెక్రటరీ మరియు కోచ్ జివిరామిరెడ్డి, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు.

## చింతలచెర్వు వెంకటకృష్ణా రావు 2వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం ఆగస్టు 21 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలంలోప్రముఖ రాజకీయ నాయకులు,సంఘ సంస్కర్త,కళ తపస్వినిగర్వి చింతలచెర్వు వెంకటకృష్ణా రావు.2వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుమాట్లాడుతూ వారి చేసిన సేవలు ప్రజల మధ్యలోనే ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పల్లె నాగేశ్వరావు, చింతూరి వెంకట్రావు,టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడికల లాలయ్య, దొడ్డి తాతారావు, శ్రీనివాస వాసు రాజు, నీలి నందు తదితరులు పాల్గొన్నారు.

## చదివే అన్నిటికీ మూలం.. హైకోర్టు పిపి.పల్లె నాగేశ్వరరావు

### - సివికే రావు రెండవ వర్ధంతి సభలో.. పలువురు వక్తలు





చర్ల ఆగస్టు 21 (నిజం న్యూస్ ) చదువువే అన్నిటికీ మూలమని ఉన్నత విద్యను అభ్యసిస్తే దేనినైనా సాధించవచ్చునని హైదరాబాద్ హైకోర్టు పి.పి పల్లె నాగేశ్వరరావు అన్నారు. సివికే రావు రెండవ వర్ధంతి సభ కు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ముందుగా సివికే రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి సివికే రావు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. తల్లిదండ్రులు బతికి ఉన్నప్పుడే పట్టించుకోని కొడుకులు ఉన్న రోజుల్లో తల్లిదండ్రుల వర్ధంతులు వారి కుమారులు సి బి కే రమణ హైకోర్టు లాయర్ సతీష్ కుమార్ లు జరపడం అభినందనీయమని కొనియాడారు.. చదివే అన్నిటికీ మూలమణి . ఉన్నత చదువులు చదివితే దేనినైనా సాధించవచ్చునని అన్నారు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతం మైన చర్లకు సీవీకే రావు చేసిన సేవలు మరువలేనివని. సేవే లక్ష్యంగా పనిచేశారని ఉన్నత చదువులు చదువుకొని ఏజెన్సీ అభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు ఆయన కుమారులు తండ్రి గారి బాటలోనే నడుస్తూ పాటుపడాలని కోరారు. అనంతరం హైకోర్టు పిపి పల్లె నాగేశ్వరరావు దంపతులకు సివికే రావు కుటుంబ సభ్యులు ఘన సన్మానం చేశారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చింతూరి వెంకట్రావు తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఎంపీడీవో ఈదయ్య. రౌతు నరసింహారావు. కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్. సాగి శ్రీనివాసరాజు చీమలమర్రి మురళీకృష్ణ. ఎర్రంకి ఉదయ. ప్రభాకర్. ఇందుల రమేష్. తడికల లాలయ్య. దొడ్డి తాతారావు. నీలి నందు చీమకుర్తి భద్రం. తాటి రామకృష్ణ. ఇందల బుచ్చిబాబు. తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వేలం ఎప్పుడు....?

**- గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ రూమ్ లు అమ్మబడును???**
**- పారదర్శకంగా వేలం నిర్వహించండి**
**- మేము అమ్ముకుంటాం మీరు చూడండి**
**- స్థానికులకు అవకాశం కల్పించండి**
**- అయోమయంలో అధికారులు**






కల్లూరు ఆగస్టు 21(నిజం న్యూస్)జిల్లాలో అతిపెద్ద మేజర్ గ్రామపంచాయతీగా సుమారు18 వేల జనాభా కలిగి ఉండి సుమారు 12 వేల ఓటర్లు ఉన్నా రాష్ట్రములోనే అతి పెద్ద మేజర్ గ్రామపంచాయతీ. ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి కొరకు కొంత ఆదాయం సమకూర్చడం కోసం గతంలో అధికారులు పాలకులు ఇప్పటివరకు సుమారు 40 పైన కాంప్లెక్స్ రూము ఏర్పాటు చేశారు వాటి ద్వారా కొంత ఆదాయం సమకూర్చబడుతుంది. అద్దెల రూపములో వచ్చే ఆదాయం ద్వారా గ్రామ పంచాయతీ అభివృద్ధికి అవసరమైన పనుల కోసం వినియోగిస్తారు..ఖమ్మం జిల్లా కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ నందు ఉన్న కాంప్లెక్స్ రూములు గత కొన్ని సంవత్సరాలుగా పాటలు నిర్వహించకుండా ఉండడంతో ఇదే గ్రామానికి చెందిన నిరుద్యోగ యువకులు గ్రామానికి సంబంధించిన ప్రజలు కాంప్లెక్స్ లకు ఎప్పుడు వేలం పెడతారని వెయ్యి కళ్ళతో ఆశతో ఎదురు చూస్తున్నారు.కానీ గత ఐదు సంవత్సరాలుగా అధికారులు మాత్రం వేలంపాట నిర్వహించకుండానే షాపులు కొనసాగించారు,దీనిలో పరమార్ధం ఏంటన్నది అర్థం కాని అంతుచిక్కని ప్రశ్నగా మారింది.గతంలో కాంప్లెక్స్ రూములు వేలంపాట దక్కించుకున్న కొందరు వాటిని అమ్ముతున్నట్లు సమాచారం ఉంది.అయితే వేలంపాట దక్కించుకున్న కొందరు వ్యక్తులు వాటిని లక్ష నుంచి 3 లక్షల రూపాయలు వరకు అమ్ముతున్నట్లు సమాచారం తెలియ వచ్చింది.అధికారులకు తెలిసి జరుగుతుందా, తెలియక జరుగుతుందా అన్న విషయంపై స్పష్టత రావాల్సిందే.వేలం పాట నిర్వహించి సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు కాంప్లెక్స్ రూములకు వేలం నిర్వహించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పరిపాలన విధానంలో అధికార యంత్రాంగం తమ పని తాము చేసుకుంటూ పోవాలి కానీ ఎందుకు ఆగిపోయారో ఎవరికీ అంతుచిక్కని ప్రశ్నలాగా మిగిలింది.మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కాంప్లెక్స్ రూమ్ లకు వేలం నిర్వహిస్తున్న ప్రచారం జోరుగా జరిగింది. ప్రజలందరూ కూడా ఎదురు చూశారు కానీ అంతలోనే స్థానికుల ఆశలు ఆవిరైపోయాయి. ఈ కాంప్లెక్స్ రూములకు వేలంపాట నిర్వహించకుండా అడ్డుకుంది ఎవరు అన్న సంగతి కూడా తెలియాల్సి ఉంది అని ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా ఇది ప్రజలకు కచ్చితంగా తెలియాల్సిందే...? అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసింది వేలంపాట దక్కించుకుంది ఎవరు? ఆ షాపులలో ఎవరు ఉంటున్నారు..? బినామీలు ఉన్నారా...? అన్న విషయాన్ని పరిశీలించాలి. ఒకవేళ అలాంటి అక్రమాలకు పాల్పడితే వారికి నోటీసులు ఇచ్చి ఆ రూములను గ్రామ పంచాయతీ స్వాధీనం చేసుకోవాలి.పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం వేలంపాట దక్కించుకున్న వ్యక్తులు ఆ షాపులను మరొకరికి ఇవ్వడానికి ఎటువంటి అధికారం వారికి లేదు. ఆ షాపు తనకు వద్దనుకుంటే గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారికి తెలియజేసి ఆ షాపును వారికి అప్పగించాలి.అధికారులు మరల దాన్ని వేలంపాట నిర్వహించి ఆ షాపులను కేటాయించవలసి ఉంటుంది. అలా కాకుండా ఎవరికి నచ్చినట్టు వారి షాపులు అమ్ముకుంటూ పోతా ఉంటే అధికారులు మౌనంగా ఉండటం వలన దానిపై పలు ఆలోచన, అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.ఇంతకాలం అయినా కూడా ఉన్నత అధికారులు వేలంపాట నిర్వహించకుండా నాన్పుడు ధోరణి ప్రదర్శించడంతో అధికారులు పట్ల పలు స్థానికులకు అనుమానాలు కలుగుతున్నాయి. అధికారులు ఎటువంటి అపోహలకు తావు లేకుండా మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న కాంప్లెక్స్ రూమ్ లపై వెంటనే స్పందిస్తూ చర్యలు చేపట్టాలని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ఉన్నత అధికారులు మేజర్ గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లపై ఉన్న అపోహలు తొలగిపోవాలంటే వెంటనే వేలంపాట నిర్వహించి అందరికీ అవకాశం కల్పించాలని స్థానికులు, నిరుద్యోగ యువతీ, యువకులు కోరుతున్నారు.

కాంప్లెక్సులపై అవకాశం ఎవరికీ...

మేజర్ గ్రామపంచాయతీలో కాంప్లెక్స్ కేటాయించే విషయంలో కేవలం ఈ గ్రామపంచాయతీ వారికే ఇవ్వాలా... లేక ఈ గ్రామం కాకపోయినా పర్వాలేదా.... ఈ మండలం కాకపోయినా ఎవరికైనా ఇవ్వచ్చా.... అనే దానిపై పంచాయతీ రాజ్ చట్టం నిబంధనలపై అధికారులు సరైన సమాధానం చెప్పవలసి ఉన్నది. అధికారులు ఏం చెప్పబోతున్నారో వేచి చూద్దాం.

## ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి...

### - ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు.. వినతి పత్రం.. న్యూ డెమోక్రసీ.. నాయకులు ముసలి సతీష్



చర్ల ఆగస్టు 21( నిజం న్యూస్ )రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు పెట్టకుండా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని, ఆర్ గ్యారంటీల అమలుకు పూనుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ముసలి సతీష్ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావుకు బుధవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ దొరల పాలన చేసిందని. మార్పు రావాలని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనియెక్కిస్తే రుణమాఫీ పై ఆంక్షలు పెట్టడం సరికాదని ఆరోపించారు జిల్లాలో 57,000 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని అందులో రెండు లక్షల వారు 11,000 మంది మాత్రమే ఉన్నారని ఇంకా వేలాది మంది రైతులు ఉన్నారని వారికి రేషన్ కార్డు ఆధార్ కార్డు పహాని నకాలని అనేక కట్టు కథలు చెబుతున్నారని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు ఇచ్చింది లేదు ఈ ప్రభుత్వం వచ్చినంక కూడా ఇచ్చింది లేదని ఇప్పుడు రేషన్ కార్డుతో ఆంక్షలు పెట్టడం అంటే దీని ఉద్దేశం ఏంటని ఆయన అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలని అమలు చేయాలని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఆంక్షలు లేకుండా బ్యాంకు మేనేజర్ లతో మాట్లాడి తక్షణమే రుణమాఫీ చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం మండల నాయకులు గొంది ముయ్యన్న పిడిఎస్యు మండల నాయకులు ఇర్పా రాజేష్ సురేష్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం ఆగస్టు 21 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంబుధవారంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈకార్యక్రమంలోమండలనాయకులురత్నం రమాకాంత్,బొంబోతుల రాజీవ్,పెద్దినేని శ్రీనివాస్,మండల అధ్యక్షులు సరేళ్ళ నరేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి,పుల్లగిరి నాగేంద్ర, కొప్పుల రాజా,ఒగ్గే రమణ, ఎన్ ఎస్ యు ఐనియోజకవర్గ అధ్యక్షులు సరేళ్ళ వెంకటేష్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, మాచినేని భాను,కల్లురి భాను,మహిళ నాయకురాలు బోడ మణి, రమాదేవి, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### - తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య
### - ఆదివాసి సంఘాల పౌర సన్మానం



భద్రాచలం ఆగస్టు 21 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యలను ఆదివాసి సంఘాల పక్షానపౌరసన్మానంనిర్వహిస్తున్నట్లు భద్రాచలం మాజీ జెడ్పిటిసి గుండు శరత్,భద్రాచలం మాజీ ఎంపీపీ గొంది బాలయ్య తెలిపారు. బుధవారం నాడు భద్రాచలంలో జరిగిన ఆదివాసిల సమావేశంలో గుండు శరత్,గొంది బాలయ్య లు మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం, మౌలిక సౌకర్యాలు కల్పన, భద్రాచలం అభివృద్ధి, గిరిజన చట్టాల రక్షణ కొరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య కృషి చేశారన్నారు. భవిష్యత్తులో మరింత సహకారం వారినుంచిఆదివాసి సమాజాఅభివృద్ధికి కృషి చేయాల్సిందిగా ఆశాభావం వ్యక్తం చేస్తూ గురువారం నాడు ఆదివాసిల తరపున సన్మానం చేయనున్నట్లుగా వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆదివాసి సంఘ పెద్దలు, నాయకులు కొరసా చిట్టిబాబు , కనితి రాధ, కోర్స జ్యోతి, కోడి శివ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో సీపీఐ లో చేరిక...




బోనకల్: ఆగస్టు 21 నిజం చెపుతా%శీ% సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ శాసన పక్ష నేత కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా గిరి ప్రసాద్ భవన్ ఖమ్మం లో ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కొంగర భాస్కర్ రావు, బోళ్ళ ప్రసాద రావు, చిరునోముల గ్రామానికి చెందిన రైల్వే రిటైడ్ ఉద్యోగి గుంపుల జయరాజు లను పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, ఏనుగు గాంధీ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ముష్టికుంట్ల సిపిఐ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో ఖమ్మం జిల్లా బ్యూరో కొణతాల పల్లి నాగేశ్వర రావు కి పితృ వియోగం

### -బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం తరపున ఘన నివాళి.
### - ప్రెస్ క్లబ్ 1 తరపున అధ్యక్ష కార్యదర్శులు ఘన నివాళి,



బోనకల్ ఆగస్టు 21 :నిజం చెపుతా%శీ%బోనకల్ లో స్థానిక వ్యాపారి ఖమ్మం జిల్లా మెట్రో బ్యూరో కొణతాల పల్లి నాగేశ్వర రావు తండ్రి సత్యనారాయణ గత కొంత కాలం అనారోగ్యం కారణం గా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఉదయం పరిస్తితి విషమించడంతో మరణించారు. మృతుడికి ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు ,ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు బోనకల్ లో నివాసం ఉంటూ వ్యాపారం చేస్తున్నారు. గన్నవరం లో సత్యనారాయణ మృత దేహానికి స్థానిక వ్యాపారులు, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు వెచ్చా సీతారామయ్య, బచ్చు వెంకటేశ్వర రావు, మిర్యాల రవి, రంగా జనార్ధన్, వెచ్చా శ్రీను, వెచ్చ నాగేశ్వర రావు, మిట్టపల్లి మల్లి ఖార్జున రావు, పబ్బతి. నాగ బ్రహ్మం, వేమా లలిత , చవట మధు, మాజీ జెడ్ పి టి సి బాణోతు కొండా, మదన్. బోనకల్ ప్రెస్ క్లబ్ వన్ అధ్యక్షులు దేగల వేలాద్రి సహాయ కార్యదర్శి యంగల గౌతం, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, మంద సత్యనడం. నివాళులు అర్పించి వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు

## విప్లవ ద్రోహిగా మారినందుకే.. నీల్సో(బంటిరాధ) ను చంపేశాం

### ఆంధ్ర ఒడిశా బోర్డర్ స్పెషల్ జోన్ కమిటీ.. మావోయిస్టు కార్యదర్శి గణేష్



చర్ల ఆగస్టు 21 (నిజం న్యూస్ ) కోవర్ట్ కుట్రలో భాగమై విప్లవ ద్రోహిగా మారినందుకే నీల్సో( బంటిరాద)ను చంపేసాం ఆంధ్ర ఒడిశా బార్డర్ స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి గణేష్ బుధవారం లేఖను విడుదల చేశారు. చెన్నాపురం సిఆర్పిఎఫ్ క్యాంప్ శివారులో మృతదేహాన్ని పడేశారు. ఇందులో కోవర్ట్ కొట్ర లో భాగ స్వాములైన విప్లవ ద్రోహులను శిక్షలు ఇందులో భాగమైన విప్లవ ద్రోహిగా మారిన నీల్సో బంటి రాదను విచారించగా శత్రువు తన పాత్రను అంగీకరించినందుకే చంపేశాం అని లేఖను విడుదల చేశారు ఈ ఘటనపై పోలీసులు విచారణ చేసి మృతదేహాన్ని చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశారు